WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాదరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
94940 54338

PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ,రంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 06, ఎడిటర్,చెరుకు ఉపేందర్, పేజీలు : 8, వెల రూ. 5, శనివారం - 07 - జూన్ - 2025

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి ..5,300 దాటిన యాక్టివ్ కేసులు



దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా వైరస్ కేసులు

5,364కు చేరిన మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య

## హైదరాబాద్ నాలాలపై కొరడా
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'

హైదరాబాద్ నగరంలోని నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం



వచ్చే నాలుగు నెలల పాటు ఈ అంశంపైనే ప్రధాన దృష్టి

వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేకంగా అధ్యయనం

నాలాలు, నీటి వనరుల ఆక్రమణలపై కఠిన చర్యలు

## ఏపీ సర్కార్ కసరత్తు.. ఇక, రేషన్ బదులు నగదు..!

- ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్



- ఎవరైనా రేషన్ వద్దనుకుంటే.. వారికి డబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట
- ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించిన ప్రభుత్వం


## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది: చంద్రబాబు



- సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందనలు
- చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడి

## భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే
# పహల్గామ్ దాడి లక్ష్యం

- జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోంది
- కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయి




జమ్మూకాశ్మీర్: ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ నిరంతరం..

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, మిగతా..2లో




## కాళేశ్వరం సమాచారమంతా
# వాళ్లిద్దరి వద్దే

కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ

"కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు

ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ ముగిసింది. భారాస హయాంలో ఆర్థిక మంత్రిగా ఈటల పనిచేసిన నేపథ్యంలో ఆయన్ను కమిషన్ విచారించింది. అనంతరం ఈటల మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిగతా..2లో

# ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే..

- ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయింది
- గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారు
- ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారు
- ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోంది



సిద్దిపేట: రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశం పెట్టి నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు మిగతా..2లో

# ఏడాదిలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు

- కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి
- కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం
- 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- విద్యుత్ హబ్‌గా రూపాంతరం
- రక్షణ పరిశ్రమలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు



అమరావతి: ఐదేళ్ల వైకాపా పాలన.. రాయలసీమను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయింది. కొప్పర్తి నోడ్, కావాల్సినవారికి సౌర, పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపు మినహా.. సీమ గతిని మార్చేలా నిర్దిష్టమైన ప్రయత్నాలు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు వేస్తోంది. ఏడాదిలోనే రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రేపోమాపో కడప ఉక్కు పనులు మొదలు కాబోతున్నాయి. రక్షణరంగ పరిశ్రమలూ రానున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌ల అభివృద్ధికి కేంద్రం నిధులిచ్చింది. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేసింది. కూటమి ప్రభుత్వం మళ్లీ పారిశ్రామికాభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేస్తోంది. భారీ పెట్టుబడులతో పరిశ్రమలు, పునరుత్పాదక ప్రాజెక్టులు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. ఏడాదిలోనే రూ.1,59,080 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వాటి ఆధారంగా సుమారు 1,26,519 మంది మిగతా..2లో

## కశ్మీర్‌లో కొత్త చరిత్ర, నెరవేరిన వందేళ్ల కల
# మోదీ ఖాతాలో మరో మైలురాయి..!!

- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవు
- ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు



ఢిల్లీ: జమ్ము కాశ్మీర్ లో వందేళ్ల కల నెరవేరింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు. బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్ లో తొలి సారి పర్యటనకు వచ్చారు. ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ వంతెన నిర్మాణం చేశారు. దీనిని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నిర్మించారు. వాస్తవానికి ఈ చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవుతో మిగతా..2లో



## తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

- నిఖిల్‌తో పాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు
- చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయలు

# సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

- హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశం
- ప్రస్తుత రాజకీయాలు, కేబినెట్ విస్తరణపై ప్రధానంగా చర్చ?
- పీసీసీ కమిటీల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావన



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటకు పైగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ విస్తరణ అవకాశాలు, అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన మిగతా..2లో

# ఏడాదిలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

వాటి ఆధారంగా సుమారు 1,26,519 మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అంచనా. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి సరిపెట్టకుండా.. నిర్దేశిత వ్యవధిలో వాటిని పూర్తిచేసేలా పర్యవేక్షించేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

ఇక వెలుగుల సీమ

సీమ 'విద్యుత్ పుంత' కాబోతోంది. 27 భారీ సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు (పీఎస్‌పీ), బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. 16వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కాబోతున్నాయి. వాటిద్వారా రూ.లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు సీమ జిల్లాకు రాబోతున్నాయి. అవన్నీ పూర్తయితే విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల హబ్‌గా మారుతుంది.

### నడవాలకు.. పారిశ్రామిక కళ

హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక నడవాలో ఓర్వకల్లు నోడ్‌ను రూ.2786.10 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. ఇక్కడి పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు రూ.200 కోట్లతో 57 కి.మీ. పైపులైన్ ఏర్పాటుచేస్తోంది. ఓర్వకల్లులో జపాన్‌కు చెందిన ఇటోయే మైక్రోటెక్నాలజీ కార్పొరేషన్, మన దేశానికి చెందిన హైడ్రెస్ గ్రూప్, బీఎన్ గ్రూప్‌లు సంయుక్తంగా రూ.14వేల కోట్లతో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమను నెలకొల్పనున్నాయి. దీనిద్వారా 2వేల మందికి ఉపాధి లభించనుంది. ఓర్వకల్లులో పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజెస్ 1200ఎకరాల్లో రూ.13వేల కోట్ల పెట్టుబడితో 'ఈవీ పార్క్' ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచంలో తొలి 'సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు'(ఐ.ఆర్.ఇ.పి.)ను రూ.24 వేల కోట్లతో గ్రీన్‌కో సంస్థ కర్నూలులో ఏర్పాటుచేస్తోంది. సౌర, పవన, పీఎస్‌పీ ప్రాజెక్టుల ద్వారా 6వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి వస్తుంది. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా కొప్పర్తి నోడ్‌ను రూ.2137 కోట్లతో అభివృద్ధి చేస్తారు. సత్యవేడులో రిజర్వ్ ఇన్‌ఫ్రాసిటీ, కుప్పంలో 2 వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కు అనంతపురం జిల్లా బేతపల్లిలో రెన్యూ సంస్థ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

విమానాశ్రయాలు.. విమానాలూ పెరిగాయి

కొత్తగా కుప్పంలో విమానాశ్రయ నిర్మాణానికి శరవేగంగా భూసేకరణ జరుగుతోంది. ఈ ఏడాదిలో నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. అనంతపురం జిల్లా తాడిపత్రి దగ్గర ఎయిర్‌స్ట్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. కర్నూలులోని ఓర్వకల్లులో విమానాశ్రయం గత తెదేపా హయాంలోనే దాదాపు పూర్తయింది. రాత్రివేళల్లో విమానాల రాకపోకలకు వీలుగా రూ.13 కోట్లతో అభివృద్ధి పనులను ప్రస్తుతం చేపట్టింది. కర్నూలు నుంచి విజయవాడకు వారంలో మూడు రోజుల పాటు కొత్త విమాన సర్వీసులు జులై రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. కడప విమానాశ్రయానికి గతంలో రెండు విమాన సర్వీసులు నడుస్తుండగా.. ఇప్పుడు వాటి సంఖ్య నాలుగుకు పెరిగింది.

ఇతర ముఖ్య ప్రాజెక్టులు

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన అధికారులు, కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి , కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం, పులివెందుల నియోజకవర్గంలోని 299 గ్రామాలకు వాటర్‌గ్రిడ్ కింద తాగునీరు అందించేందుకు రూ.480 కోట్లతో పనులు, బద్వేలు-నెల్లూరు మధ్య రూ.3653 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు

నాడు కియా.. నేడు బీఈఎల్

గత తెదేపా ప్రభుత్వం కియా పరిశ్రమ తీసుకొచ్చి వాహనరంగంలో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చింది. ఈసారి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ వంటి రక్షణరంగ పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అనంతపురం జిల్లా పాలసముద్రంలో దేశంలోనే అతిపెద్ద డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేస్తోంది. భారత్ ఫోర్జ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ కళ్యాణి గ్రూప్ రక్షణ, ఏరోస్పేస్ పరికరాల తయారీ పరిశ్రమను ఏర్పాటుచేయనుంది.

సీమకు గోదావరి జలాలు

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా బనకచర్ల కాంప్లెక్స్‌కు 200 టీఎంసీల నీటిని మళ్లించేలా ప్రతిపాదన రూపొందించింది. ఆ నీటిని రాయలసీమ సాగు, తాగు అవసరాలకు వినియోగించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ ప్రాజెక్టు కోసం రూ.81,900 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

కడప ప్రజల ఉక్కు కల తీరబోతోంది

సొంత జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఐదేళ్లలో రెండుసార్లు జగన్ శంకుస్థాపన చేసినా.. కడప ప్రజల ఉక్కు కల సాకారం కాలేదు. దాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతోంది. ఇటీవల కడపలో జరిగిన మహానాడు వేదికగా త్వరలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## కశ్మీర్‌లో కొత్త చరిత్ర, నెరవేరిన వందేళ్ల కల

# మోదీ ఖాతాలో మరో మైలురాయి.!!

బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్ లో తొలి సారి పర్యటనకు వచ్చారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ వంతెన నిర్మాణం చేశారు. దీనిని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నిర్మించారు. వాస్తవానికి ఈ చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవుతో కలిగి ఉంది. దీని వల్ల జమ్మూ-శ్రీనగర్ మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. జమ్మూకశ్మీర్‌లో చినాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ అట్ట హాసంగా ప్రారంభించారు.ఇది ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు ఉంటుంది. ఇక ప్యారిస్‌లోని ప్రపంచ వింత అయిన ఈఫిల్ టవర్‌ను కూడా తలదన్నేలా ఈ చినాబ్ రైల్వే వంతెన ఉంటుంది. చినాబ్ నదిపై నిర్మితమైన ఈ వంతెనను భారతీయ రైల్వే చరిత్రలో ఇంజినీరింగ్ అద్భుతంగా భావిస్తున్నారు. పర్వతాలను చీల్చుకుంటూ, లోయలను దాటుకుంటూ ఎన్నో వంతెనలు, సొరంగాల ద్వారా ప్రయాణికులను గమ్యానికి చేరుస్తుంది ఈ రైల్వే లైన్. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్క్ బ్రిడ్జ్. గంటకు 266 కి.మీ వేగంతో గాలులు వీచినా వంతెన చెక్కుచెదరదు. ఈ రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో కట్రా -శ్రీనగర్ మధ్య 3 గంటల ప్రయాణ సమయం తగ్గనుంది. ప్రధాని మోదీ శుక్రవారం జమ్మూకశ్మీర్?లోని కట్రాలో రూ.46,000 కోట్ల విలువైన ప్రాజెక్ట్?లనకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత చినాబ్? రైల్వే వంతెన వద్దకు చేరుకున్న ప్రధాని వ్యూ పాయింట్ నుంచి వంతెనను పరిశీలించారు. తర్వాత ప్రాజెక్టుకు సంబంధించిన విశేషాలను అధికారులు ఫొటో ప్రజంటేషన్ ద్వారా మోదికి వివరించారు. ఐకానిక్ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే మ్యూజియంను ప్రధాని సందర్శించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, కార్మికులతో కూడా ప్రధాని ముచ్చటించారు. కట్రా-శ్రీనగర్, కశ్మీర్-కట్రా వందేభారత్ రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా ఊపారు.

## ఏపీ సర్కార్ కసరత్తు.. ఇక, రేషన్ బదులు నగదు..!

ఢిల్లీ: రేషన్ బదులు నగదు ఇచ్చే విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఏపీలో గతంలో ఉన్న విధానానికి స్వస్తి చెప్పా.. ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్.. ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు మరో కీలక ప్రతిపాదన వచ్చిందట.. ఒకవేళ ఎవరైనా రేషన్ వద్దనుకుంటే.. వారికి డబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట.. ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించింది ప్రభుత్వం.. ఇక, బియ్యం వద్దనుకునే వారికి ఆ డబ్బులు కాకుండా.. అందుకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలనే ప్రతిపాదనలు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది.. మరోవైపు, సీఎం నారా చంద్రబాబు నాయుడు.. ఈ నెల 1న కోనసీమ జిల్లా పర్యటనలో బియ్యం వద్దనుకునే వారికి డబ్బులు ఇస్తామని ప్రకటించిన విషయం విదితమే.. రేషన్ బదులు నగదు ఇచ్చే విషయంపై కసరత్తు ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతులకు సంబంధించి అధ్యయనం చేస్తోందట.. గతంలో పాండిచ్చేరి ప్రభుత్వం అమలు చేసిన వివరాలు సేకరిస్తున్నారు అధికారులు.. ఒక వేళ రేషన్ బదులుగా నగదు ఇస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అందే సహకారంపై కూడా దృష్టి సారించింది ఏపీ ప్రభుత్వం.. అయితే, అక్రమ బియ్యం అరికట్టడానికి రేషన్ బదులు నగదు అమలు కూడా మంచిదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. దీంతో, సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది.. దీనిపై త్వరలో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు..

## వైఎస్సార్‌సీపీ నేత నారాయణరెడ్డి

# కుటుంబానికి వైఎస్ జగన్ పరామర్శ

### అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు





వైఎస్సార్ జిల్లా: వైఎస్సార్‌సీపీ నేత నారాయణరెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడిన వైఎస్ జగన్.. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో ఆయన పరువు పోయిందని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారింది. అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే పహల్గామ్ దాడి లక్ష్యం

జమ్మూకాశ్మీర్: ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ నిరంతరం..

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు.

వందే భారత్ కూడా..

చీనాబ్ వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ద్వారా జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణం 3 గంటలు తగ్గనుంది.

రైతులకు కూడా..

చీనాబ్, అంజీ వంతెనలను భారతదేశ ఇంజనీరింగ్ శక్తి, ఆకాంక్షల సంకేతంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెనలు ఈఫిల్ టవర్ కంటే ఎత్తైనవని, పీర్ పంజాల్ కొండల సవాళ్లను అధిగమించి నిర్మించారని పేర్కొన్నారు. ఈ వంతెనలు కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాదని, కాశ్మీర్ ఆర్థిక వృద్ధికి కొత్త శకాన్ని తీసుకొస్తాయని మోదీ వెల్లడించారు. ఈ వంతెనల ద్వారా కాశ్మీర్ ఆపిల్స్ జాతీయ మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, సమయానికి చేరుకుంటాయన్నారు. దీనివల్ల స్థానిక రైతులకూ లాభం చేకూరుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

## ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే.. హరీష్ ఆగ్రహం

సిద్ధిపేట: రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశం పెట్టి నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలు అప్పులు తెచ్చి గ్రామాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దామే అని.. గ్లోబల్ బతికుంటే, ఉరివేసుకుని చనిపోయేవాడంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాఫ్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి అయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంగమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది: చంద్రబాబు



అమరావతి: ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్ లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



# నా కణతపై తుపాకీ పెట్టినా నిజమే చెప్తా.. కాళేశ్వరం సమాచారమంతా వాళ్లిద్దరి వద్దే

కాళేశ్వరం ప్రాజెక్టు సమాచారమంతా కేసీఆర్, హరీశ్‌రావు వద్దే ఉందన్నారు. ఇందులో ఆర్థిక శాఖ పాత్ర పెద్దగా లేదని చెప్పారు. ఆ శాఖకు అన్ని విషయాలూ తెలియవని పేర్కొన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు. ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఛైర్మన్‌గా ఉన్నారు. నీటి లభ్యత అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారు. ఆనకట్టల నిర్మాణం సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశం. ఆ నిర్మాణంపై రాజకీయ నాయకులకు ఏం తెలియదు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది. ఇవాళ కమిషన్ ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని అడిగారు. దీనిపై ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలి. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి.. కఠినంగా శిక్షించాలి. ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా" అని ఈటల రాజేందర్ అన్నారు.

కమిషన్ ఎదుట ఈటల తెలిపిన అంశాలివే..!.. క్యాబినెట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందని ఆయన కాళేశ్వరం కమిషన్‌కు ఈటల చెప్పినట్లు సమాచారం. సాంకేతిక కమిటీ, క్యాబినెట్ కమిటీ సిఫార్సు మేరకు క్యాబినెట్ నిర్ణయం జరిగిందని చెప్పారు. సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్ట్యా ప్రాజెక్టు లొకేషన్‌ను తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చినట్లు చెప్పారు. నిధుల కొరత దృష్ట్యా కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డీపీఆర్‌లో ఉందని చెప్పారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా అని ఈటలను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని ఈటల బదులిచ్చారు.

## మోదీజీ.. నాకు ప్రమోషన్ ఎప్పుడు?: ప్రధానిని అడిగిన సీఎం

ఇంటర్నెట్‌డెస్క్: ప్రధాని మోదీ తనను త్వరలో ప్రమోట్ చేస్తారని ఆశిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన మోదీ వద్ద ఆయన రాష్ట్ర హోదా అంశాన్ని ప్రస్తావించారు. ఆ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను. నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను. అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి.. లెఫ్టినెంట్ గవర్నర్ గా ప్రమోషన్ వచ్చింది. త్వరలో నాకు ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్నా. దీన్ని సరిదిద్దడానికి ఎక్కువ సమయం పట్టదనుకుంటున్నాను" అని ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్ ఎల్‌జీగా మనోజ్ సిన్హా ఉన్నారు. జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఒమర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో పాటు జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి రాష్ట్ర హోదాకోసం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను డిమాండ్ చేయబోనని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. "పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నావి అంత చౌకబారు రాజకీయాలు కావు. గతంలో రాష్ట్ర హోదా అడిగాం.. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు" అని గతంలో వ్యాఖ్యానించారు. తాజాగా చినాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ఎదుట మళ్లీ తన డిమాండ్ వినిపించారు.

## ఎట్టకేలకు దిల్లీ సీఎంకు అధికారిక నివాసం కేటాయింపు

ఇంటర్నెట్‌డెస్క్: దిల్లీ సీఎం రేఖా గుప్తా కు అధికారిక నివాసాన్ని గుర్తించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దాదాపు 100 రోజుల తర్వాత ఆమెకు కొత్త బంగ్లాను కేటాయించారు. ఇది ఆమె నియోజకవర్గానికి దగ్గరగా ఉన్న సివిల్ లైన్స్‌లోని రాజ్ నివాస్ మార్గంలో ఓ బంగ్లా. ఈ క్రమంలోనే డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్‌కు, సాంఘిక సంక్షేమ మంత్రి రవీంద్ర ఇంద్రరాజ్‌లకు కూడా ఇక్కడే బంగ్లాలు కేటాయించారు. గతంలో ఆప్ నేత మనీశ్ సిసోదియా ఉన్న మధుర రోడ్డులోని ఇంటిని పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ ఇకపై ఉపయోగించనున్నారు. భాజపా ప్రభుత్వంలోని కొత్త ఎంపీలందరికీ ఇప్పటికే కొత్త నివాసాలను కేటాయించారు. సీఎం ప్రస్తుతం షాలిమార్ బాగ్‌లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చే సందర్శకులు, వీఐపీలు, సీనియర్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక సచివాలయానికి వెళ్లేందుకు రోజూ 25 కిలోమీటర్లు ఆమె ప్రయాణించాల్సి వస్తోంది. ఆమె నియోజకవర్గానికి దగ్గరగా ఉన్న సివిల్ లైన్స్ లేదా లుటియెన్స్ ప్రాంతాలకు అధికారులు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కాగా.. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లాను అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ) 'గా భాజపా అభివర్ణించింది. దీంతో ఆ బంగ్లాలోకి వెళ్లేందుకు భాజపా సీఎం విముఖత వ్యక్తంచేశారు.

## తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసాలేను శుక్రవారం అరెస్టు చేశారు. ముంబయికి వెళ్తుండగా బెంగళూరు ఎయిర్‌పోర్టులో అరెస్టు చేసి విచారణకు తరలించారు. నిఖిల్‌తో పాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్‌ను కూడా డీఎన్ఏ సంస్థతో కలిసి ఆయనే సమన్వయం చేసినట్లు పోలీసులు చెబుతున్నారు.

అభిమాని.. గుండె నిండా గాయాలు

బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చలు మొదలయ్యాయి. అందరినీ ఏకకాలంలో అనుమతించటం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అటు కర్ణాటక హైకోర్టు కూడా ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షలమంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించటంలో వైఫల్యం ఎవరిదో తేల్చిచెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఘటనకు కర్ణాటక క్రికెట్ సమాఖ్య, ఆర్‌సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే తాజా అరెస్టులు చోటుచేసుకున్నాయి.

## హైదరాబాద్ నాలాలపై కొరడా
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో నాలాల సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలాలపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న వాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని నాలాలపై ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన దృఢంగా చెప్పారు.

## ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వంటి దర్యాప్తు సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక కేసులో తమ విచారణను ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ వాయిదా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలాఉంటే... ఈ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరిన్ని కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం వైఎస్ జగన్ మాజీ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి, అలాగే పి. కృష్ణ మోహన్ రెడ్డిలు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా, ఇతర నిందితుల రిమాండ్ నివేదికలలో వీరి పేర్లు వెలుగులోకి రావడంతో, ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డిలతో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వారికి ఊరట లభించలేదు. హైకోర్టు వారి పిటిషన్లను తిరస్కరించింది.

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి:.. 5,300 దాటిన యాక్టివ్ కేసులు

ఢిల్లీ: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ రోజు ఉదయం 8 గంటలకు విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం పలు కీలక వివరాలు వెల్లడయ్యాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. కొత్తగా నమోదైన మరణాల్లో రెండు కేరళలో, పంజాబ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఆరోగ్య శాఖ నివేదిక పేర్కొంది. క్రియాశీల కేసుల విషయానికొస్తే, కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు అధిక సంఖ్యలో యాక్టివ్ కేసులతో తర్వాత స్థానాల్లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

మొదటి పేజి తరువాయి



అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన వివిధ కమిటీల నియామకం వంటి కీలక అంశాలపై వీరిద్దరూ సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ గత పది రోజులుగా పార్టీ నేతలతో విస్తృతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

## కర్నూలుజిల్లా వాసులకు ప్రతిష్టాత్మకమైన యోగ భూషణ్ అవార్డులు





కర్నూలు:- కర్నూలు జిల్లాకు చెందిన యోగ గురువులు డాక్టర్ ఎస్.ముంతాజ్ బేగం,రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టిలకు అఖిలభారత యోగ శిక్ష సంఘం జాతీయ అధ్యక్షులు మంగేష్ త్రివేది ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అదియోగి యోగ భూషణ్ అవార్డులను ప్రకటించారు. 12 సంవత్సరాలుకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్విరామంగా యోగాలో సేవలందిస్తున్న వారికి ఈ జాతీయ వార్డు ప్రధానం చేస్తున్నట్లు మంగేష్ త్రివేది తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి,ముంతాజ్ బేగంలు మాట్లాడుతూ అఖిలభారత యోగ శిక్ష మహా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఢిల్లీలో అవార్డు అందుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమను ప్రోత్సహించిన వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వాసులకు అవార్డు రావడం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సీఈఓ విజయ్ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు కేఈ జగదీష్ కుమార్, శ్రీనివాసులు, క్రీడా సంఘాల కార్యదర్శులు డాక్టర్ రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా శిరివెళ్ల ఇంజనీర్ బొనగిరి సంజీవ కొండయ్య సులోచన దంపతుల కుమారుడు డాక్టర్ సందీప్, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ శివకుమార్ శాంతి గార్ల కుమార్తె డాక్టర్ ధరణి ల వివాహ ఎంగేజ్మెంట్ రిసెప్షన్...



శిరివెళ్ల: శిరివెళ్ల (నాగర్ కర్నూల్.కొల్లాపూర్) శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఆర్యవైశ్య కాలనీ బోనగిరి సంజీవ కొండయ్య సులోచన దంపతుల కుమారుడు డాక్టర్ సందీప్, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ శివకుమార్ శాంతి దంపతుల కుమార్తె డాక్టర్ ధరణిల వివాహ ఎంగేజ్మెంట్ కొల్లాపూర్ లోని వాసవి కళ్యాణ మండపంలో రిసెప్షన్ అత్యంత వైభవంగా నిర్వహించారు. పలువురు అధికారులు ప్రజలు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రముఖ వైద్యులు అయినటువంటి డాక్టర్ బోనగిరి సందీప్ డాక్టర్ ధరణి వివాహ వేదిక మరియు శుభ ముహూర్తాలను ప్రముఖ వేద పండితుల ద్వారా నిర్ణయించనున్నారు. ఎంగేజ్ మెంట్ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల రుచికరమైన వంటలు వండి వడ్డించి ఆతిథ్యం కల్పించి శిరివెళ్ల ఇంజనీర్ బోనగిరి సంజీవ కొండయ్య గారు అభిమానాన్ని చాటుకున్నారు

## ప్రజలకు మెరుగైన సేవలే మన లక్ష్యం

**పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం సంక్షేమం లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ**

**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీ ఎ స్**




నంద్యాల : విధినిర్వహణలో పోలీస్ సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే మన లక్ష్యమని పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీ ఎ స్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసు గ్రీవియన్స్ డే కార్యక్రమం లో పేర్కొన్నారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ స్పందించి సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఉపాధి బిల్లులు చెల్లింపులో కాలయాపన తగదు



నందికొట్కూరు :- ఉపాధి బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తే ప్రభుత్వ ఆఫీసులు స్తంభింప చేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు హెచ్చరించారు. శుక్రవారం నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొంగర వెంకటేశ్వర్లు,లక్ష్మణ తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి కూలీల ఉద్దేశించి ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ ఉపాధి పనులు చేసిన కూలీలకు మూడు నెలలు అవుతున్న ఉపాధి బిల్లులు చెల్లించకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు, ఉద్దేశపూర్వకంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల పట్ల ఉపాధి పనుల పట్ల శ్రద్ధ లేదని వారు ఆరోపించారు, ఉపాధ్య హామి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పొందుతున్న అన్నారు అందులో భాగంగానే ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించకుండా, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు గత ఆరు నెలల నుంచి వారి జీతభత్యాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు, ఉపాధి నిధులను మెటీరియల్ పేరుతో పక్కదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు, కూలీలకు పనిముట్లు ఇవ్వడంలో, ఉపాధి పనుల దగ్గర సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు, ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఎం రఘునాథ్, విజయ్ కుమార్, ఎం రాంబాబు, కృష్ణయ్య,గొల్ల శ్రీరాములు, సలీం భాష, జమ్ములింగం,యశోదమ్మ, అంజనమ్మ,లక్ష్మీదేవి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో అవయవ దానం చేసిన మొట్టమొదటి మహిళ సుజాత

## పార్థివ దేహానికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం, ఘన నివాళులు

**రెడ్ క్రాస్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సహకరించి, నివాళులర్పించిన జిల్లా అధికారులు రెడ్ క్రాస్ విజ్ఞప్తి మేరకు జిల్లా ఎస్పీ అవయవ దాత సుజాత పార్థీవదేహానికి నంద్యాల నుండి స్వగ్రామం వరకు పోలీస్ ప్రోటోకాల్ వాహనాలను ఏర్పాటు చేసి పోలీస్ శాఖ తరపున ఘన నివాళు లర్పించారు స్వచ్ఛందంగా పాల్గొని నివాళులు అర్పించిన అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు**



నంద్యాల : నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బోప్ప నాగేంద్ర గౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తెల్లపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నంద్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు నాగేంద్ర గౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగ సునీల్, రవి తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపడం జరిగింది. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచన మేరకు కిమ్స్ హాస్పిటల్ లో సుజాత దేహం నుండి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన 6 మంది జీవితాలలో వెలుగులు నింపారు. పార్థివ దేహము కర్నూలు నుండి నంద్యాల బొమ్మలసత్రము చేరుకున్న వెంటనే పూలవర్షం కురిపించారు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో, ప్రోటోకాల్ వాహనాలతో స్వగ్రామము గుంతనాలకు పార్థివదేహాన్ని చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా డిఎస్పి మంద జావలి ఐపీఎస్, మంత్రి ఫరూక్ కుమారుడు %చీఎం% ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తాసిల్దారులు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వర్రెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లాలో మొట్టమొదట అవయవదానం చేసిన సుజాత కి ఘన నివాళులు అర్పించడానికి జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,మీడియా వారు అద్భుతంగా సహకరించిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అవయవదానానికి సహకరించిన సుజాత కుటుంబ సభ్యులకు రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సుజాత సోదరి విజయ మాట్లాడుతూ అవయదానం చేయాలని మా ఆకాంక్షను మా చెల్లి కోరికను రెడ్ క్రాస్ వారు అద్భుతంగా సహకరించి విజయవంతం చేశారని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీ నంది కాలేజ్ ప్రతిభ పురస్కారాలకు ఎంపిక



P. MEGHANA - Sr.MPC EM



M .NAVEEN - Sr.MPC EM

నందికొట్కూరు :- నందికొట్కూర్ శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్ మీడియాకు ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్అధిక మార్కులు సాధించిన ఎస్ఎండి.అఖిల్, ఎస్.సుహానా బేగం, పి. మేఘన, ఎం. నవీన్, ప్రతిభా పురస్కారాలకు ఎంపిక కావడం జరిగింది అన్నారు.విద్యార్థులు తమ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని నడవాలన్నారు. ఓటమి చెందినప్పుడు కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ , అధ్యాపక బృందం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్ రావు, రమణ జి, శివశంకర్, కోటి వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హైవే ప్రారంభం కాకముందే పగుళ్లు



నందికొట్కూరు నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం కేంద్రం నందు జూపాడు బంగ్లా ఊరు బయట వెళ్లే నేషనల్ హైవే రోడ్డు పనులను పరిశీలించిన యం సిపిఐ(యు), సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీల బృందం. పనులను సందర్శించిన సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు. పిక్కిలి వెంకటేశ్వర్లు,యం సిపిఐ (యు) జిల్లా కన్వీనర్ ప్రాతకోట.లాజరస్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులను విస్తరా పనుల్లో భాగంగా కర్నూల్ టు గుంటూరు వరకు నేషనల్ హైవేకు నిధులు మంజూరు చేసిందని ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నేషనల్ హైవే పనులు ప్రారంభమైన చోట నాణ్యత లేకపోవడం ప్రారంభం కాకముందే జూపాడుబంగ్లా మండలం మీదుగా వెళుతున్న రహదారుల్లో క్వాలిటీ లేకపోవడంతో హైవే పైనుంచి కిందికి నీళ్లు వెళ్లే సైడ్ బెడ్. ఉడిపోవడం రోడ్డు క్వాలిటీ కంట్రోల్ పర్యవేక్షణ లోపం వలన కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేయడంతో రోడ్డు కృంగిపోవడం జరుగుతుంది దీనికి తోడు రోడ్డుకు వేయాల్సినటువంటి మట్టిని నాపరాయితో వేయడం వలన కుంగిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ఈమధ్య కాలంలోనే రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారు నేషనల్ హైవేను నందికొట్కూరు ప్రాంతంలో సందర్శించిన సందర్భంగా కాంట్రాక్టర్లు అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు అయినా కాంట్రాక్టర్ల పనితీరు మార్పు లేదన్నారు దీనికి తోడు నేషనల్ హైవేలో ప్రారంభమైన ప్రాంతాల్లో గార్గేయపురం దగ్గర ప్లై ఓవర్ క్రుంగడం జరిగిందని అదేవిధంగా నాగలూటి, తర్తూరు, పారుమంచాల అంచే దగ్గర ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారన్నారు. సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయలేకపోవడం వలన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలు,ఎంపీలు కాంట్రాక్టర్లు అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీ ఐ(యు) డివిజన్ కార్యదర్శి ప్రాతకోట.మర్రిస్వామి,సిపిఐ యం,ఎల్ లిబరేషన్ పార్టీ డివిజన్ నాయకులు నరసింహులు,ఏసన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను పురస్కరించుకుని నంద్యాలలో ఈద్గా నందు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఫరూక్



నంద్యాల : రాష్ట్రవ్యాప్తంగా రేపు ఉదయం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా నంద్యాల భీమవరం రోడ్డులోని ఆల్ ఫురఖాన్ ఈద్గా వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ మంత్రి నస్యాం మహమ్మద్ ఫరూక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈద్ నమాజ్ కోసం పెద్ద సంఖ్యలో ముస్లింలు ఈద్ కు చేరుకొనున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, శుభ్రత, తాగునీటి సౌకర్యం వంటి అంశాల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ఈద్గా కమిటీతో పాటు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారు మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం శాంతి,త్యాగానికి ప్రతీక. ఈ పర్వదినాన్ని అందరూ సోదరభావంతో జరుపుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి మరియు ఐక్యత వైపు పయనించాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.



## ముస్లిం సోదరలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన చల్లా శ్రీలక్ష్మి రెడ్డి



కర్నూలు : అవుకు మండల ప్రజలకు ముస్లిం సోదర సోదరీమణులకు చల్లా శ్రీలక్ష్మి రెడ్డి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని, ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని, ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని శ్రీలక్ష్మి రెడ్డి ఆకాంక్షించారు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.. ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని చల్లా శ్రీలక్ష్మి రెడ్డి ఆకాక్షించారు.



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్

ఆలూరు:- ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ముస్లిం సోదరులకు మరియు మొలగవల్లి గ్రామ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్ రాజ్ బక్రీద్ పండుగ త్యాగము కరుణ అన్ని సామాజిక వర్గాలను గౌరవించే గుణములను పెంపొందిస్తుందని ప్రజలందరిపై అల్లా ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని తెలిపారు..

## విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలి



కర్నూలు:--జిల్లాలోని నారాయణ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా అవార్డులు రావడం గమనార్హం అని, అందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని నారాయణ పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమాదేవి తెలిపారు. స్థానిక ఎలుకూరు బంగ్లా నారాయణ పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాల్గొని ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరానికి పదవ తరగతిలో అత్యధిక మార్పులు సాధించిన వారికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డుల జాబితాలో మాధవనగర్, ఎలుకూరు బంగ్లా నారాయణ విద్యార్థులు నలుగురు ఉండడం విశేషమాన్నారు. ప్రతిభ అవార్డులు విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం, వారి ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి లక్ష్యాలను సాధించడానికి సహాయపడుతుందన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పాఠ్య ప్రణాళిక వాటి అమలలో మార్పులు చేసుకుంటూ ముందుకెళ్లడం వల్ల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని సంతోషంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి నరేశ్, కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ భాష, ప్రిన్సిపల్ మహమ్మద్ ఆల్తాఫ్, ఎ డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కర్నూలునగరంలో బ్యానర్లు, పోస్టర్లు తొలగింపు



కర్నూలు:- నగరంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, నగరపాలక సంస్థ కౌన్సిల్ సంఖ్య 78 తీర్మానానికి విరుద్ధంగా వివిధ ప్రాంతాల్లో అతికించిన పోస్టర్లు, జెండాలు, బ్యానర్లను శుక్రవారం నగరపాలక సిబ్బంది తొలగించారు. గత కొంత కాలంగా నగర సుందరీకరణ పనులను పాడు చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న నగరపాలక, తాజాగా మంగళవారం నుండి వాటి తొలగింపునకు శ్రీకారం చుట్టింది.



## కర్ణాటకలో కాంగ్రెస్ ఖతం.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీదే అధికారం..



**న్యూఢిల్లీ,:** రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ పాలన పట్ల కర్ణాటక ప్రజల్లో అసంతృప్తి పెరిగినట్లు తాజాగా సర్వేలో తేలింది. పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఇప్పటికిప్పుడు కర్ణాటక అసెంబ్లీకి ఎన్నికలు జరిగితే బీజేపీ ఘన విజయం సాధిస్తుందని సర్వే చెప్పింది. అయితే, ఇప్పటికీ సిద్ధరామయ్య రాష్ట్రంలో అత్యధిక మంది ఇష్టపడే ముఖ్యమంత్రి ఫేస్‌గా ఉన్నారని సర్వే చెప్పింది. మొత్తం, 10,481 మంది సర్వేలో ప్రతిస్పందించారు. సర్వే ప్రకారం, బీజేపీ పూర్తి మెజారిటీతో 136-159 సీట్లు సాధిస్తుందని అంచనా వేసింది. బీజేపీకి 51 శాతం ఓట్లు వస్తాయని తెలిపింది. కాంగ్రెస్‌కి 40.3 శాతం (2023లో 42.88శాతం) ఓట్లతో 53-82 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. జేడీఎస్ 5 శాతం ఓట్లతో 3-6 సీట్లకు మాత్రమే పరిమితమవుతుందని సర్వే చెప్పింది. కర్ణాటకలో మొత్తం 224 సీట్లు ఉన్నాయి, అధికారానికి మ్యాజిక్ ఫిగర్ 113 సీట్లు. బీజేపీ కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో గత 20 ఏళ్ల నుంచి ప్రధాన పాత్ర పోషిస్తున్నప్పటికీ మూడు సార్లు -2004, 2008, 2018లో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, మ్యాజిక్ ఫిగర్ 113ని సాధించి ఎప్పుడూ అధికారాన్ని చేపట్టలేదు. ముఖ్యమంత్రిగా మాత్రం కాంగ్రెస్ నేత సిద్ధరామయ్య 29.2 శాతం ఓటర్లతో టాప్ ప్లేస్‌లో ఉన్నారు. మరో కాంగ్రెస్ నేత 10.7 శాతం ఓట్లతో డీకే శివకుమార్ రెండో ప్లేస్‌లో ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రులు బి.ఎస్. యడియూరప్ప (5.5 శాతం), బసవరాజ్ బొమ్మై (3.6 శాతం) మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర (5.2 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇదిలా ఉంటే, కర్ణాటక ప్రజలు ప్రధానిగా మరోసారి నరేంద్రమోడీ వైపే నిలిచారు. నరేంద్రమోడీకి 59 శాతం మంది సపోర్ట్ చేయగా, రాహుల్ గాంధీకి 17 శాతం, యోగి ఆదిత్యనాథ్‌కి 11 శాతం మంది ప్రతివాదులు మద్దతుగా నిలిచారు.

## వల్లభనేని వంశీ కస్టడీ పూర్తి.. 20 కేజీలు తగ్గారని భార్య వెల్లడి..!



**అమరావతి,:** వల్లభనేని వంశీ రెండు రోజుల కస్టడీ పూర్తి అయింది.. బాపులపాడు నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో నమోదైన కేసుకి సంబంధించి వంశీని రెండ్రోజుల పాటు పోలీసులు విచారించారు. వంశీని 30కిపైగా ప్రశ్నలు అడిగారు. నకిలీ ఇళ్ల పట్టాలను ఎక్కడ ఎవరు ఎందుకు తయారు చేసారని వంశీని పోలీసులు ప్రశ్నించారు. నకిలీ ఇళ్ల పట్టాల తయారీలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే విషయాల్ని అడిగారు. తనకు నకిలీ పట్టాలతో సంబంధం లేదని వంశీ సమాధానం చెప్పారు. వంశీ అస్వస్థతకు గురైన నేపథ్యంలో సరిగ్గా విచారణ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. కస్టడీ అనంతరం వంశీని నూజివీడు కోర్టు నుంచి విజయవాడ సబ్ జైలుకి తరలించారు. ఈ సందర్భంగా వంశీ భార్య పంకజ శ్రీ మాట్లాడారు. "వంశీ తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్నారు. సీ క్యాప్ తో మాత్రమే శ్వాస తీసుకునే పరిస్థితి లో ఉన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం పూర్తి స్థాయిలో అందటం లేదు. ఎయిమ్స్ వంటి మెరుగైన ఆసుపత్రిలో వైద్యం అందించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరాం. 105 కిలోల నుంచి 85 కిలోలకి బరువు తగ్గిపోయారు." అని పేర్కొన్నారు.

## అధికారంలోకి రాగానే మాట మార్చేశారు.. పవన్ కల్యాణ్‌పై పేర్నినాని ఫైర్..



**అమరావతి,:** జగన్ ప్రభుత్వంలో తక్కువ రేటుకే సినిమాలు చూడాలి అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారని పేర్ని నాని గుర్తు చేశారు.. అప్పుడు ఇదే పవన్ కళ్యాణ్.. నోటికి వచ్చినట్లు మాట్లాడారన్నారు.. సినిమా మాది మా ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటామని గతంలో పవన్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. పవన్ అధికారంలో ఉంటే ఓ మాట.. ప్రతిపక్షంలో ఉంటే మరో మాట మాట్లాడటం సరికాదన్నారు. సినిమా వాళ్లకు గొడవలు జరుగుతున్న సమయంలో జైళ్లో వేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. సినిమా ఫీల్డ్ ను ఉద్ధరిస్తారని ఆ శాఖ తీసుకున్న మంత్రి థియేటర్ యాజమాన్యాలపై విచారణకు ఆదేశించారని చెప్పారు.. ఇవి దివాలకోరు రాజకీయాలు కావా? అని నిలదీశారు. మీ చెప్పు చేతల్లో ఉన్న మంత్రితో బెదిరింపులు చేస్తారా? అని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని ఫైర్ అయ్యారు. జైళ్లలో వస్తామని బెదిరిస్తున్నారని.. రాబోయే ఫ్లాప్ సినిమా కోసం ఇంతలా చేయాలా? అని మండిపడ్డారు. గతంలో పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు అందరికీ గుర్తున్నాయని.. సినిమా వాళ్ళను బెదిరించటానికి మీరు ఎవరు? అని ప్రశ్నించారు. అసలు వాళ్ళ సమస్య ఏంటో మీకు తెలుసా? అని అడిగారు. వైసీపీకి అంతక్రియలు చేస్తామని వ్యాఖ్యానించిన సోమిరెడ్డిపై పేర్ని నాని ఫైర్ అయ్యారు.అంత్యక్రియలు చేయటం సోమిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని.. రాజకీయంగా చేరదీసిన ఎన్టీఆర్ కే వెన్నుపోటు పొడిచిన ఘనులు వీళ్ళని సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవులు ఇవ్వలేదని ఎవరికి పడితే వాళ్లకు అంత్యక్రియలు చేయకండని సూచించారు. వాసంశెట్టి సుభాషే ఒక పిల్ల గాడిద అని తీవ్రంగా విమర్శించారు..

## దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్‌హౌస్‌కి పరిమితమయ్యారు



**హైదరాబాద్, :** ఎమ్మెల్సీ కవిత మాజీ సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖ వ్యవహారం తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇంట్లో కుంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతం అవుతున్నాడని, ఎకు మేకై మరో పవర్ సెంటర్ రావడంతో మతిభ్రమించి, రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ మాట్లాడారని ఆయన మండిపడ్డారు. కవిత ఎపిసోడ్ ను డైవర్ట్ చేయడానికి కేటీఆర్, సీఎం రేవంత్ పై ఆరోపణలు చేశాడని, కేటీఆర్ ముందు ఇంట్లో రగులు నాకు ఇప్పటిని సరిపెట్టుకోవాలన్నారు మహేష్ గౌడ్. పది సంవత్సరాల టిఆర్ఎస్ తప్పిదాలను కవిత తప్పులను ఎత్తి చూపిందని, టీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా..కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో, కేటీఆర్ భయపడుతున్నాడని, బీఆర్ఎస్ కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయని, బిఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందన్నారు మహేష గౌడ్. కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదును కోసం హరీష్ రావు ఎదురు చూస్తున్నారని, దిక్కుతోచని స్థితిలో కెసిఆర్ ఫామ్ హౌస్ కి పరిమితమయ్యారన్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలని, పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే, కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

# నియంతలను తలదన్నిన నెతన్యాహు



నియంతల ఏలుబడిలో పౌరహక్కులకు తావు ఉండదు. మంచీ, మానవత్వానికి చోటు దొరకదు. నిరంకుశత్వానికే అక్కడ అగ్రతాంబూలం. కానీ, నేటి ఆధునిక యుగంలో ప్రజాస్వామ్యం ముసుగులో నియంతలను తలదన్నే దేశాలున్నాయంటే నమ్మశక్యం కాదు. అలాంటి దేశాల జాబితాలో అగ్రస్థానం ఇజ్రాయెల్ దేనంటే ఆశ్చర్యపోనక్కరలేదు. పేరుకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న ఈ దేశంలో అధికార పీఠంపై కూర్చున్నది అక్షరాలా ఓ నియంత. ఆ పెద్దమనిషి పేరు బెంజమిన్ నెతన్యాహు. ఆయన నేతృత్వంలో గాజాపై గత 18 నెలలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండలో 52 వేల మందికి పైగా అసువులు బాశారు. లక్షలాదిమంది క్షతగాత్రులయ్యారు. అయినా ఆయన యుద్ధకాంక్ష మాత్రం తీరలేదు సరికదా, రానురాను మరింత పెచ్చరిల్లుతోంది. గాజాపై 'పరిపూర్ణ విజయం' సాధించేవరకూ విశ్రమించబోనని ఇటీవల ఆయన చేసిన శపథమే ఇందుకు ఉదాహరణ. 'గాజాను మొత్తం స్వాధీనం చేసుకుంటాం. అక్కడ నెలకొన్న కరవు పరిస్థితులను నివారించవలసి ఉంది' అంటూ ఆయన తాజాగా చేసిన ప్రకటన గిచ్చి జోలపాడటమనే సామెతను గుర్తు చేయక మానదు. గాజాను ఇంతటి దుర్భర స్థితిలోకి నెట్టిన నెతన్యాహు ఇప్పుడు దానిని బాగు చేస్తామనడాన్ని చూసి ముక్కున వేలేసుకోనివారు ఉండరు. గాజాలో ప్రస్తుత పరిస్థితిని వర్ణించడానికి మాటలు చాలవు. ఎక్కడ చూసినా శిథిల భవనాలు, బక్కచిక్కిన మనుషులు. ఆకలి బాధను తట్టుకోలేక కళ్లముందే బిడ్డలు చనిపోతుంటే ఏడవడానికి కూడా ఓపికలేని మాతృమూర్తులను చూస్తే ఎవరికైనా గుండె చెరువుకాక మానదు. గాజాకు తక్షణ మానవతాసాయం అందకపోతే, రానున్న 48 గంటల్లో 14వేల మంది చిన్నారులు క్షుద్బాధతో చనిపోయే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందంటే, అక్కడి పరిస్థితి ఎంత భీతావహంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కానీ నెతన్యాహు మనసు మాత్రం కరగడం లేదు. గత కొన్ని నెలలుగా మానవతాసాయంపై ఉక్కుపాదం మోపిన ఆ పెద్దమనిషి, ఐక్యరాజ్య సమితి హెచ్చరికతోనూ దిగిరాకపోగా, పరిమితి సాయానికి మాత్రమే అనుమతినిస్తామనడం కరడుగట్టిన రాక్షసత్వానికి నిదర్శనం. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా యుద్ధం ప్రారంభించిన నెతన్యాహు ఆ లక్ష్యానికి ఎగనామం పెట్టి, ఆస్పత్రులు, శరణార్థి శిబిరాలపైనా యథేచ్ఛగా బాంబుల వర్షం కురిపిస్తూ అమాయకుల ప్రాణాలు హరిస్తున్నారు. ఇప్పటివరకూ ఇజ్రాయెల్ సైన్యం హతమార్చిన యాభైరెండు వేలమందిలో హమాస్ ఉగ్రవాదులు ఎంతమందో ఆయన చెప్పగలరా? జనవరి నెలలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలో తొక్కి మళ్లీ యుద్ధానికి సిద్ధపడిన నెతన్యాహు ప్రధాన లక్ష్యం గాజా ఆక్రమణే. గాజాను స్వాధీనం చేసుకుని, కరవు పరిస్థితులను నివారిస్తామని నెతన్యాహు చెబుతుండగా, అక్కడి ప్రజలను వేరే చోటికి తరలించి, గాజాను అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంటున్నారు. మొత్తానికి ఇద్దరికీ ఒకటే లక్ష్యం.. గాజాను హస్తగతం చేసుకోవడం. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టీ పట్టగానే ఆధునిక శాంతిదూత అవతారమెత్తిన ట్రంప్, రష్యా- ఉక్రెయిన్‌బీ హమాస్- ఇజ్రాయెల్ యుద్ధాలపై గుడ్లురిమారు. తక్షణమే యుద్ధవిరమణ జరగకపోతే జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కానీ, వాస్తవంలో తాను ఆశించింది జరగకపోగా, ఇజ్రాయెల్‌ను కనీసం చర్చల వేదికపైకి కూడా రప్పించలేకపోతున్నారు. అంతెందుకు, గాజాపై ఇజ్రాయెల్ అమానుష కాండను తాజాగా బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా ముక్తకంఠంతో ఖండించగా అమెరికా వాటితో గొంతు కలపకపోవడం దేనికి సంకేతం? ఇజ్రాయెల్‌తో స్వేచ్ఛా వాణిజ్య చర్చలను సైతం నిలిపివేసి, బ్రిటన్ తన నిబద్ధతను చాటుకోవడం ప్రశంసనీయం. హమాస్ చెరలో ఉన్న బందీల విడుదలే లక్ష్యంగా 2023 అక్టోబర్ 1న యుద్ధం ప్రారంభించిన నెతన్యాహు ఇప్పుడు తన లక్ష్యాన్ని తానే తుంగలో తొక్కి గాజా ఆక్రమణ దిశగా అడుగులు వేయడానికి స్వప్రయోజనాలతోపాటు రాజకీయ ప్రయోజనాలు కూడా కారణం. యుద్ధాన్ని ఎంతకాలం కొనసాగిస్తే అంతకాలం తాను పదవిలో కొనసాగవచ్చునన్నది ఆయన ఆలోచనగా కనబడుతోంది. ఇప్పటికే నెతన్యాహుపై అనేక అవినీతి ఆరోపణలపై వివిధ కోర్టులలో విచారణ జరుగుతోంది. మరోవైపు నిరంతర యుద్ధం పట్ల ఇజ్రాయెల్ లోనూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇప్పటికైనా మేలుకోవాలి. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా దేశాల బాటలో ఇజ్రాయెల్‌పై వత్తిడి తెచ్చేందుకు చేయీచేయీ కలిపి ముందుకు రావాలి. గాజాకు మానవతా సాయం అందించడమే తక్షణ కర్తవ్యంగా నెతన్యాహు మెడలు వంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలి.

# గ్లోబల్‌ట్యాక్స్‌తో గ్రీన్‌గ్యాస్ ఉద్గారాలు తగ్గేనా?



గ్లోబల్ వార్మింగ్ కట్టడికోసం గ్రీన్‌హౌస్ ఉద్గారాల (హరిత వాయువుల వెల్లువ)పై గ్లోబల్ ట్యాక్స్ విధించడానికి షిప్పింగ్ వనరుగా ఉన్న ప్రధాన దేశాలు అంగీకారం తెలిపాయి. దీని ప్రకారం నౌకలు విడుదల చేసే ప్రతి టన్ను కార్బన్ డైయాక్సైడ్‌పై ఇకనుంచి కనీసం 100 డాలర్ల వంతున పన్ను విధించనున్నాయి. ఆయా దేశాల నౌకలు లక్షాలను చేరలేకపోయినా, ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ నెట్ జీరో ఫండ్‌కు నిధులు అందించకున్నా 2028 నుంచి ఈ ట్యాక్స్‌ను వసూలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఏప్రిల్ 11న లండన్‌లో 60కి పైగా దేశాల ప్రతినిధులతో ఇంటర్నేషనల్ మారిటైం ఆర్గనైజేషన్ (ఐఎంఒ) సమావేశం జరిగింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం దీనికి గైర్హాజరు కావడం గమనార్హం. ఓడల్లో వాడే ఇంధనానికి సైతం ఈ సమావేశం పలు ప్రమాణాలను నిర్దేశించింది. మొత్తం ఉద్గారాల్లో షిప్పింగ్ వాటా 3 శాతమని ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. ఓడల సంఖ్యతోపాటు వాటి పరిమాణం పెరుగుతుండడం, అందుకు అనుగుణంగా ఇంధనవాడకం విపరీతంగా పెరిగిపోతుండటంతో రానున్న రోజుల్లో షిప్పింగ్ ఉద్గారాలు ఇంకా ఎక్కువవుతాయని భావిస్తున్నారు. ఐఎంఒ భేటీలో కుదిరిన ఒప్పందంపై సెక్రటరీ జనరల్ ఆర్సెనియో డొమింగెజ్ హర్షం వెలిబుచ్చారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి షిప్పింగ్ ఆధునికీకరణకు ఎన్నో సంక్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటూ ఈ బృందం అర్థవంతమైన ఏకాభిప్రాయాన్ని సాధించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ వాణిజ్యానికి సముద్ర నౌకా రవాణా అన్నది వెన్నుముక వంటిది. ఏటా సుమారు 12 బిలియన్ టన్నుల సరకు నౌకలపై రవాణా అవుతుందని యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఎడి) 2023 నివేదిక వెల్లడిస్తోంది. 2022లో సముద్ర వాణిజ్యం 0.4 శాతం తగ్గినా, కంటైనర్ల ద్వారా రవాణా (2024 నుంచి కంటైనర్ల రవాణా ఏటా 3% పెరుగుతోంది) చమురు, గ్యాస్ రవాణా 2022 నుంచి క్రమంగా 6%, 4.6 శాతం పెరుగుతుండడంతో 2028 నాటికి మొత్తం సముద్ర వాణిజ్యం 2.1% నుంచి 2.2% వరకు పెరుగుతుందని అంచనా. ఈ విధమైన పెరుగుదల ఇంధన వాడకానికి మరింత ఆజ్యం పోస్తుంది. గత దశాబ్దకాలంగా షిప్పింగ్ ఉద్గారాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఏటా విడుదలయ్యే ఒక బిలియన్ మెట్రిక్ టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ ఉద్గారాలు, 3% గ్లోబల్ గ్రీన్‌హౌస్ గ్యాస్‌తో సమానం. భారీ నౌకలు ప్రతి ట్రిప్పుకు ఎక్కువ సరకును రవాణా చేస్తుంటాయి. భారీ మొత్తంలో ఇంధనాన్ని మండిస్తుంటాయి. పనామా, లిబేరియా, మార్షల్ దీవుల్లో ఇదే పరిస్థితి. ప్రపంచం మొత్తం మీద రవాణా అయ్యే టన్నుల సరకుల్లో మూడోవంతు ఈ రేవుల ద్వారానే జరుగుతుంది. అంతే సమానంగా ఉద్గారాలు విడుదల అవుతుంటాయి. ఇంటర్నేషనల్ మారటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఒ) 2023 సవరించిన గ్రీన్‌హౌస్ గ్యాస్ (జిహెచ్‌జి)వ్యూహం (స్ట్రాటెజీ) ఆశించే లక్షాలను నిర్దేశించింది. 2008 నాటి ఉద్గారాలస్థాయిలను ప్రామాణికంగా తీసుకుని 2030 నాటికి 20% నుంచి 30% వరకు ఉద్గారాలు తగ్గించాలని, 2050 నాటికి జీరో స్థాయికి చేరుకోవాలని నిర్దేశించింది. అయినప్పటికీ, ఎలాంటి చొరవ తీసుకోకుంటే ఉద్గారాలు మరింత ఎక్కువగా పెరుగుతాయని అంచనా వేశారు. యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ గుర్తించడం బట్టి భౌగోళిక రాజకీయ మార్పులు, ఉక్రెయిన్ యుద్ధం వంటి పరిణామాలు, మళ్లీ చమురు, ఆహార ధాన్యాల నౌకల రవాణా టన్నుల భారం కన్నా మరింత దూరం సాగేలా చేస్తున్నాయి. 2023లో చమురు రవాణా దూరంతోపాటు సుదీర్ఘకాలం సాగింది. ఐఎంఒ మెరైన్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ నిర్ణయించిన గ్లోబల్ కార్బన్ టాక్స్ మేరకు ఆయా లక్షాల నౌకలు నెట్ జీరో నిధులను అందించడం కానీ, లేదా ఉద్గారాల నియంత్రణ కానీ చేయలేకపోతున్నాయని వ్యాఖ్యానించింది. ఇది వాడుతున్న ఇంధన ప్రమాణాల బట్టి ఆధారపడి ఉంది. ఉద్గారాలను పూర్తిగా, లేదా కొంత స్థాయివరకు తగ్గించడానికి దోహదపడే హైడ్రోజన్, మెథనాల్, అమెనియా వంటి వాటిని ప్రోత్సహించడం అవసరం. ప్రకృతికి విరుద్ధమైన మానవ కార్యకలాపాల వల్ల భూమి వేడెక్కిపోతూనే ఉంది. 1850లో భూ ఉష్ణోగ్రతను నమోదు చేయడం మొదలైనప్పటి నుంచి అత్యుష్ణ సంవత్సరంగా 2023 రికార్డు సృష్టించగా, వెంటనే 2024 ఆ రికార్డును బద్దలు కొట్టింది. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్లూఎంఒ) గత జనవరిలో ఈమేరకు ఓ నివేదిక విడుదల చేసింది. అసలు గడచిన పదేళ్లు భూమిపై గత 125000 ఏళ్లలోనే అత్యుష్ణ సంవత్సరాలని ఐరోపా, బ్రిటన్, జపాన్ దేశాల వాతావరణ సంస్థలు నిర్ధారించాయి. బొగ్గు, చమురు ఆధారిత పారిశ్రామిక విప్లవం వచ్చినప్పటి నుంచి భూ ఉష్ణోగ్రత పెరుగుతూ వస్తోంది. ఈ పెరుగుదల 1.5 సెల్సియస్ డిగ్రీలకు (2.7 ఫారన్ హీట్) మించకుండా చూడాలని 2015లో పారిస్ వాతావరణ సభ తీర్మానించింది. కానీ ఈ ఏడాది భూ ఉష్ణోగ్రత ఆ పరిమితిని మించి 1.6 సెల్సియస్ డిగ్రీలకు పెరిగిందని ఐరోపా కమిషన్‌కు చెందిన కొపెర్నికస్ వాతావరణ విభాగం తెలిపింది. జపాన్ ఈ పెరుగుదలను 1.57 డిగ్రీలుగా, బ్రిటన్ 1.53 డిగ్రీలుగా లెక్కగట్టాయి. వాతావరణ మార్పుల వల్ల వరదలు, తుపానులు, అనావృష్టి తలెత్తి గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 14,000 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, సహజ వాయువులను మండించడం వల్లనే వాతావరణంలో కర్బనం పెరిగి ఉష్ణోగ్రతను పెంచుతోంది. పారిశ్రామిక విప్లవంనుంచి సంపన్న ఐరోపా, అమెరికా ఖండ దేశాలు శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రపంచానికి 170 లక్షల కోట్ల డాలర్ల నష్టం కలిగించాయి. ఈ నష్టాలను అధిగమించడానికి వర్ధమాన దేశాలకు లక్షల కోట్ల డాలర్ల సహాయం చేయాల్సిన సంపన్న దేశాలు కేవలం 30,000 కోట్ల డాలర్లను అదీ 2035 కల్లా విదిలిస్తామని ప్రతిపాదించాయి. భూగోళం వేడెక్కడ మనేది కఠోరమైన వాస్తవమని డబ్లుఎంఒ తాజా నివేదిక మరోసారి రుజువు చేస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. భూతాపం పెరగడం మాతాశిశు ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తోంది. వేడి ఎక్కువగా ఉండే రోజుల సంఖ్య పెరుగుతున్నందున నెలలు నిండక ముందే శిశు జననాలు సంభవిస్తున్నాయి. తల్లులకు 4 మధ్య ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. 20202కాలంలో 247 దేశాలు, 940 నగరాల్లో అధిక వేడిరోజులు రెట్టింపు అయ్యాయని తేల్చారు. గడిచిన అయిదేళ్లలో భారత్‌లో గర్భిణులకు ప్రమాదకరమైన రీతిలో జాతీయ స్థాయిలో ఏటా సగటున ఆరు అదనపు అత్యుష్ణ రోజులు నమోదైనట్టు నివేదికలు చెబుతున్నాయి.

# విపక్షరాష్ట్రాల్లో ఇడి దూకుడు




సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)పై మరోసారి సుప్రీం కోర్టు ఆగ్రహించడం తాజాగా చర్చనీయాంశమైంది. గత ఏడాది మే నెలలో ఇడి దర్యాప్తు తీరుపై ఎన్నో ఫిర్యాదులు రావడంతో సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించింది. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని హెచ్చరించింది. అయినాసరే ఇడి వ్యవహారంలో మార్పు రాలేదన్న విమర్శలు వస్తున్నాయి. చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందని గత కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ. 1000 కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈ ఏడాది మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇడి సోదాలు జరిపింది. ఇటీవల మళ్లీ మేనెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలపై రాష్ట్రపోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇడి సోదాలు చేస్తోందని, టాస్మాక్ అధికారులను హింసిస్తోందని తమిళనాడు ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో తాజాగా సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇడి తీరును తప్పుపట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఆగ్రహించింది. కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థల్లో కూడా బుధవారం (మే 21) ఇడి సోదాలు చేపట్టడం కలకలం రేపుతోంది. ఈ విద్యాసంస్థలు గత కొన్నేళ్లుగా పేరుపొందినవే. కర్ణాటక ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతుండడంతో బిజెపి కన్నెర్రనౌతోందని అందుకే దర్యాప్తు సంస్థలతో భయపెడుతోందని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తోందని కర్ణాటక కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హోం మంత్రి విద్యాసంస్థలకు, రన్యారావుకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు ఇడి అనుమానిస్తోంది. ఈ దాడులు వెనుక కేంద్రంలోని అధికార బిజెపి ప్రేరణ ఉందని కర్ణాటక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది రూ. 2000 కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో అప్పటి చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్‌ను ఇరికించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రయత్నిస్తోందని, దీనికోసం తమ రాష్ట్రంలో భయానక పరిస్థితి కల్పిస్తోందంటూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలో భాగంగా అవతలివారిని బెదిరించి భయపెట్టడం మంచిది కాదని సుప్రీం కోర్టు ఇడిని మందలించింది. మనీలాండరింగ్ చట్టం లోని కొన్ని నిబంధనలను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని కూడా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చింది. ఆనాడు చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం సాగడం రాజకీయంగా అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే అన్న అపవాదు కూడా వచ్చింది. కర్ణాటకలో వాల్మీకి ఎస్‌టి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుక్కునేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేరును తెరపైకి తీసుకురావడానికి కూడా ఇడి పావులు కదిపినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈమేరకు ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ కల్లేష్ బి ఫిర్యాదు చేయడంతో ఇడి అధికారులు ఇద్దరిపై కర్ణాటకలో ఎఫ్ఐఆర్ నమోదైంది. అయితే కర్ణాటక హైకోర్టు దీనిపై స్టే విధించడంతో ఈ వ్యవహారానికి బ్రేకు పడింది. నగదు అక్రమ చలామణీ జరిగిందని ఇడి పెడుతున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువే అని సుప్రీం కోర్టు కూడా గతంలో వ్యాఖ్యానించింది. పక్కాగా సాక్షాధారాలు సేకరించడంలో ఇడి వైఫల్యాన్ని సుప్రీం ఎత్తి చూపింది. 2014 2024 మధ్య కాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద 5297 కేసులు పెట్టగా, వాటిలో 40 కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని కేంద్ర హోంశాఖ గత ఏడాది వెల్లడించిన సంగతి ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌పై సోదాలు కూడా దూకుడుగా హద్దులు దాటుతుండడమే అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఇడి విశ్వసనీయతకు తీరని కళంకం. టాస్మాక్‌పై జరుగుతున్న మనీ లాండరింగ్ దర్యాప్తుపై సుప్రీం స్టే విధించడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బిజెపి కుట్రల్లో ఇదో భాగంగా తమిళనాడు ప్రభుత్వం విమర్శిస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులు విచక్షణా రహితంగా సాగుతున్నాయన్న అపవాదు చాలా కాలంగా వినిపిస్తోంది. కేంద్రం కనుసన్నల్లోనే ఇవి పనిచేస్తున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న విపక్ష పాలిత రాష్ట్రాల పైనే ఈ దాడులు టార్గెట్ చేసుకుంటున్నాయి. ద

ఆయా వర్గాల ఆస్తులు జప్తు అవుతున్నాయి. ఇడి జప్తు చేసిన ఆస్తుల పరిస్థితి పరిశీలిస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో 200405 నుంచి 201314 వరకు కేవలం రూ. 5346 కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 నుంచి 2022 వరకు రూ. 99,356 కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో 95% ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే.

ప్రభాత సూర్యుడు

## సంపాదకీయం

# విపక్షరాష్ట్రాల్లో ఇడి దూకుడు

## (విశ్లేషణ)

సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)పై మరోసారి సుప్రీం కోర్టు ఆగ్రహించడం తాజాగా చర్చనీయాంశమైంది. గత ఏడాది మే నెలలో ఇడి దర్యాప్తు తీరుపై ఎన్నో ఫిర్యాదులు రావడంతో సుప్రీం కోర్టు తీవ్రంగా మందలించింది. దర్యాప్తుల సమయంలో భయోత్పాత వాతావరణం సృష్టించవద్దని హెచ్చరించింది. అయినాసరే ఇడి వ్యవహారంలో మార్పు రాలేదన్న విమర్శలు వస్తున్నాయి. చాలా కేసుల దర్యాప్తులో ఇడి తనకున్న అసాధారణ అధికారాలతో దూకుడుగా వ్యవహరిస్తోందని గత కొన్ని సంఘటనల బట్టి తెలుస్తోంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే మద్యం రిటైలర్ టాస్మాక్‌లో రూ. **1000** కోట్ల మేర అవకతవకలు జరిగాయని ఈ ఏడాది మార్చిలో ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఇడి సోదాలు జరిపింది. ఇటీవల మళ్లీ మేనెల ఆరంభంలో టాస్మాక్ అధికారుల ఇళ్లల్లోనూ తనిఖీలు చేసింది. ఈ అవకతవకలపై రాష్ట్రపోలీసులు, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఇడి సోదాలు చేస్తోందని, టాస్మాక్ అధికారులను హింసిస్తోందని తమిళనాడు ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో తాజాగా సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇడి తీరును తప్పపట్టింది. సోదాల పేరుతో హద్దులు దాటుతున్నారని ఆగ్రహించింది. కర్ణాటక హెూం మంత్రి జి. పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థల్లో కూడా బుధవారం (మే **21**) ఇడి సోదాలు చేపట్టడం కలకలం రేపుతోంది. ఈ విద్యాసంస్థలు గత కొన్నేళ్లుగా పేరుపొందినవే. కర్ణాటక ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాదరణ పొందుతుండడంతో బిజెపి కన్నెర్రనౌతోందని అందుకే దర్యాప్తు సంస్థలతో భయపెడుతోందని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తోందని కర్ణాటక కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. కన్నడ నటి రన్యారావు బంగారం స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హెూం మంత్రి విద్యాసంస్థలకు, రన్యారావుకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు ఇడి అనుమానిస్తోంది. ఈ దాడులు వెనుక కేంద్రంలోని అధికార బిజెపి ప్రేరణ ఉందని కర్ణాటక కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది రూ. **2000** కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో అప్పటి చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్‌ను ఇరికించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రయత్నిస్తోందని, దీనికోసం తమ రాష్ట్రంలో భయానక పరిస్థితి కల్పిస్తోందంటూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విధి నిర్వహణలో భాగంగా అవతలివారిని బెదిరించి భయపెట్టడం మంచిది కాదని సుప్రీం కోర్టు ఇడిని మందలించింది. మనీలాండరింగ్ చట్టం లోని కొన్ని నిబంధనలను కేంద్ర దర్యాప్తు సంస్థలు దుర్వినియోగం చేసి భయపెట్టడం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని కూడా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు దృష్టికి తెచ్చింది. ఆనాడు చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వ్యవహారం సాగడం రాజకీయంగా అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికే అన్న అపవాదు కూడా వచ్చింది. కర్ణాటకలో వాల్మీకి ఎస్‌టి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుక్కునేలా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేరును తెరపైకి తీసుకురాడానికి కూడా ఇడి పావులు కదిపినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈమేరకు ఇడి అధికారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని కర్ణాటక రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ కల్లేష్ బి ఫిర్యాదు చేయడంతో ఇడి అధికారులు ఇద్దరిపై కర్ణాటకలో ఎఫ్‌ఐఆర్ నమోదైంది. అయితే కర్ణాటక హైకోర్టు దీనిపై స్టే విధించడంతో ఈ వ్యవహారానికి బ్రేకు పడింది. నగదు అక్రమ చలామణీ జరిగిందని ఇడి పెడుతున్న కేసుల్లో చాలావరకు శిక్షలు పడడం తక్కువే అని సుప్రీం కోర్టు కూడా గతంలో వ్యాఖ్యానించింది. పక్కాగా సాక్షాధారాలు సేకరించడంలో ఇడి వైఫల్యాన్ని సుప్రీం ఎత్తి చూపింది. **2014 2024** మధ్య కాలంలో నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద **5297** కేసులు పెట్టగా, వాటిలో **40** కేసుల్లో మాత్రమే శిక్షలు పడ్డాయని కేంద్ర హెూంశాఖ గత ఏడాది వెల్లడించిన సంగతి ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. ఇప్పుడు తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే మద్యం రిటైలర్ టాస్మాక్‌పై సోదాలు కూడా దూకుడుగా హద్దులు దాటుతుండడమే అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఇడి విశ్వసనీయతకు తీరని కళంకం. టాస్మాక్‌పై జరుగుతున్న మనీ లాండరింగ్ దర్యాప్తుపై సుప్రీం స్టే విధించడం ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బిజెపి కుట్రల్లో ఇదో భాగంగా తమిళనాడు ప్రభుత్వం విమర్శిస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులు విచక్షణా రహితంగా సాగుతున్నాయన్న అపవాదు చాలా కాలంగా వినిపిస్తోంది. యన్న అను కేంద్రం కనుసన్నల్లోనే ఇవి పనిచేస్తున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న విపక్ష పాలిత రాష్ట్రాల పైనే ఈ దాడులు టార్గెట్ చేసుకుంటున్నాయి. ఆయా వర్గాల ఆస్తులు జప్తు అవుతన్నాయి. ఇడి జప్తు చేసిన ఆస్తుల పరిస్థితి పరిశీలిస్తే యుపిఎ ప్రభుత్వ హయాంలో **200405** నుంచి **201314** వరకు కేవలం రూ. **5346** కోట్ల ఆస్తులే జప్తు కాగా, మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత **2014** నుంచి **2022** వరకు రూ. **99,356** కోట్ల విలువైన ఆస్తులు జప్తు అయ్యాయి. అలాగే ఇడి కేసుల్లో **95%** ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లో నమోదైనవే.

# ఐక్యరాజ్య సమితి సాక్షిగా.. ప్రపంచం ముందు పాకిస్తాన్ ఉగ్రవాద బండారాన్ని బయటపెట్టిన భారత్.. !

ఉగ్రవాదులకు, పౌరులకు మధ్య తేడా చూపని పాకిస్తాన్‌కు ప్రాణరక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని భారత్ తేల్చి చెప్పింది. సాయుధ సంఘర్షణలో పౌరుల రక్షణ అంశంపై ఐక్యరాజ్యసమితిలో చర్చ సందర్భంగా భారత్ తన గొంతు బలంగా వినిపించింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులను పాక్ రాయబారి ప్రస్తావించటంతో భారత్ ధీటుగా బదులిచ్చింది. భారత్ దశాబ్దాలుగా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులతో పోరాడుతోందని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ అన్నారు. ముంబై దాడుల నుంచి మొదలుకుని ఇటీవల పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై ఉగ్రదాడుల దాకా పాకిస్తాన్ కిరాతకాలను యూఎన్‌వోలో ప్రస్తావించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం కలిసి పోరాడాలని, ఉగ్రవాదులకు రక్షణ కల్పించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్ కోరారు. పౌరులు, మానవతావాదులు, జర్నలిస్టులు, మీడియా నిపుణులకు ఎదురవుతున్న ముప్పులను పరిష్కరించాల్సిన తక్షణ అవసరాన్ని హరీష్ గుర్తు చేశారు. అదే సమయంలో మెరుగైన జవాబుదారీతనం యంత్రాంగాలకు పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రతినిధి అనేక అంశాలపై చేసిన నిరాధారమైన ఆరోపణలను హరీశ్ సమర్థవంతంగా తిప్పికొట్టారు. భారతదేశం దశాబ్దాలుగా తన సరిహద్దుల్లో పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాద దాడులను ఎదుర్కొంటోందని హరీష్ అన్నారు. ఇది ముంబై నగరంపై జరిగిన 26/11 భయంకరమైన దాడి నుండి 2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను దారుణంగా హత్య చేసిన వరకు ఐక్యరాజ్యసమితి ముందు ఉంచారు. 'పాకిస్తాన్ ఉగ్రవాద బాధితులు ప్రధానంగా పౌరులు, ఎందుకంటే దాని లక్ష్యం మన శ్రేయస్సు, పురోగతి, నైతికతను దాడి చేయడం.

అలాంటి దేశం తన పౌరుల భద్రతపై చర్చలో పాల్గొనడం కూడా అంతర్జాతీయ సమాజానికి అవమానం' అని హరీశ్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇది సైనిక




ఘర్షణగా మారింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. వారిలో ఎక్కువ మంది పర్యాటకులు. దీంతో ప్రతీకార చర్యగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని, మే 7 తెల్లవారుజామున భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. ఇందులో 9 చోట్ల ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు ధ్వంసమయ్యాయి. దీని తరువాత, పాకిస్తాన్ భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం ప్రారంభించింది. ఇది సైనిక సంఘర్షణను మరింత పెంచింది. పాకిస్తాన్ దాడిని భగ్నం చేస్తూ, భారతదేశం ప్రతీకారం తీర్చుకుని దాని 11 వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. మే 10న, ఇరుపక్షాలు ఒకరిపై ఒకరు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# కశ్మీర్ విద్యార్థులు నేరస్థులా?

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన మారణకాండను యావద్దేశం గర్హించింది. పర్యాటకులు ఏ మతం వారో పట్టిపట్టి ఆరా తీసి ఉగ్రవాదులు కాల్పులు జరపడం దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించింది. ఇప్పుడు అదే రీతిలో కశ్మీర్‌లోయ కాకుండా బయట ఉత్తరాది ప్రాంతాల్లో కశ్మీరీలపై దాడులు చేయడం ఆందోళన కలిగిస్తోంది. కశ్మీరీ అయితే చాలు వారి దాడులకు బలైనట్టే. ఈ దాడులకు పాల్పడుతున్న వారికి ఉగ్రవాదులకు తేడా ఏం లేదు. పహల్గాం ఉగ్రదాడితో ఎలాంటి సంబంధం లేకపోయినా, విద్యార్థులను, వ్యాపారులను నేరస్థులుగా ఇతర ప్రాంతాల్లో అనుమానించడం, దాడులు చేయడం తరచుగా జరుగుతున్నాయి. పహల్గాం సంఘటన జరిగిన ఆరురోజుల్లోనే ఈవిధంగా దేశం మొత్తం 17 సంఘటనలు జరిగాయి. ఎక్కువగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాల్లో ఒక వర్గానికి చెందిన మితవాద వర్గాల దురుసుతనమే ఈ సంఘటనల వెనుక కనిపిస్తోంది. పంజాబ్‌లో కశ్మీర్ విద్యార్థులను క్యాంపస్‌లోనే కర్రలతో, పదునైన ఆయుధాలతో దాడి చేశారు. ఉత్తరాఖండ్‌లో కాలేజీలనుంచి వెళ్లిపోవాలని బెదిరించారు. ఢిల్లీలో జామియా, మిలియా ఇస్లామియా విద్యార్థిపై దౌర్జన్యం చేశారు. హిమాచల్‌ప్రదేశ్, ముస్సోరీలో కశ్మీరీ శాలువాలు విక్రయించే వ్యాపారులపై దాడులు జరిగాయి. కశ్మీర్‌లో ఏదైనా హింస జరిగితే కశ్మీరీలంతా అనుమానితులవుతుండడం పరిపాటిగా సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి బాధాకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న కశ్మీర్ విద్యార్థులకు భద్రత గాలిలో దీపంలా తయారైంది. దేశంలో వీరికి భద్రత కల్పించే పటిష్టమైన, వ్యవస్థాపరమైన యంత్రాంగం లేదు. అలాగని వారి భద్రతను ప్రజల భావోద్వేగాలతో మారుతున్న అభిప్రాయాలకు విడిచిపెట్టకూడదు.పహల్గాం వంటి దాడులకు పాల్పడే ముష్కరుల లక్ష్యం కేవలం చంపడమే కాదు, సమాజాన్ని చీల్చడం, ప్రజల్లో నమ్మకాన్ని పోగొట్టడం, సామాజిక సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయడం, సామాజిక వర్గాల్లో అనుమానాలను ప్రేరేపించడం. ఈ నేపథ్యంలో మనం స్పష్టంగా తెలుసుకోవలసింది కశ్మీరీ విద్యార్థులను హింసించడం దేశభక్తిలో భాగం కాదు. దేశాన్ని అంతర్గతంగా చీల్చాలనుకుంటున్న వారికి విద్యార్థులను దాసోహం చేయడమే అవుతుంది. ఈ హింసాకాండలు కొత్తేమీ కావు. కశ్మీర్ లోయలో ఏదైనా హింసాత్మక సంఘటన జరిగినా లేదా సైనికులు ముష్కరులకు బలైపోయినా, కశ్మీరీ విద్యార్థులకే తరచుగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. చాలా మంది విద్యార్థులు పేదరికంతోను, సంఘర్షణలతోను సతమతమవుతున్నా ఉన్నత చదువుల ద్వారా చక్కని భవిష్యత్ కోసం నిరీక్షిస్తున్నారు. వీరికి అన్ని విధాలా సహకారం అందడానికి బదులు కేవలం కశ్మీరీ అయినందున నేరస్థులుగా అనుమానించడం శోచనీయం. యూనివర్శిటీలు, ఇతర విద్యాసంస్థలు వీరిని పీడించే బందిఖానాలుగా మారుతుంటే పాలనా యంత్రాంగాలు పట్టించుకోవడం లేదు. కాలేజీ నిర్వాహకులు, చట్టాలు, పౌరసమాజం వారిని దేశసంక్షోభ



సమయాల్లో బలిపశువులు కాకుండా చూడాలి. వారి ఫిర్యాదులను పరిష్కరించే అధికారులను నియమించాలి. వివక్షకు తావు లేని విధానాలు అమలు చేయాలి. స్థానిక పోలీస్‌ల సహకారంతో వారికి మూకుమ్మడి దాడులనుంచి రక్షణ కల్పించాలి. విధానాలకు అతీతంగా వారి మానసిక క్షోభను నివారించే ప్రయత్నం చేయాలి. క్లిష్ట పరిస్థితుల్లో ఈ విద్యార్థులు తీవ్ర ఆవేదనకు, మానసిక నైరాశ్యానికి గురవుతున్నారు. దేశం పట్ల వారు తమ విధేయతను నిరూపించుకునేలా అవకాశం కల్పించాలి. దేశంలోని మరే ఇతర విద్యార్థి వర్గాలకు ఇలాంటి దుస్సంఘటనలు ఎదురు కాకుండా చూడాలి. ఇలాంటి చర్యలు తీసుకోకుంటే విద్యార్థుల్లో భయం పెరిగి, తమ గుర్తింపు ఎవరికీ తెలియకుండా కాలేజీ క్యాంపస్‌ల్లో దాక్కొనే పరిస్థితి ఏర్పడుతుంది. తమ బాధలు ఎవరికీ చెప్పుకోలేక సుదీర్ఘకాల ఆందోళనలో మగ్గిపోవలసి వస్తుంది. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది జ్ఞాపకాలను నిజంగా మనం మన్నించాలనుకుంటే మతపరమైన ప్రతీకార ఉచ్చులో మనం ఇరుక్కోకూడదు. సంస్థాగత సంకల్పానికి మనం స్పందించాలి. అంతర్గతంగా సాగుతున్న ఈ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలి. క్లిష్టపరిస్థితుల్లో కశ్మీరీ విద్యార్థులకు ఎక్కడా, ఏ విద్యాసంస్థల్లోనూ వేధింపులు, బెదిరింపులు, దాడులు ఎదురు కాకుండా ఒక జాతీయ స్థాయి విద్యావిధానాన్ని అమలు చేయడం తప్పనిసరి. సామాజిక, సామరస్య వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఒక హింసాత్మక సంఘటన చాలన్న ముష్కరుల జోస్యానికి అవకాశం ఇవ్వరాదు. హింసకు మన సమాధానం ఐక్యత తప్ప పగ, ప్రతీకారం కారాదు. మనబలం కరుణే తప్ప ప్రతిదాడి కారాదు. కశ్మీరీ విద్యార్థులు కోరుకునేది మన నుంచి అనుమానం కాదు, మనం అందించే సంఘీభావం. ఇప్పుడు మనకు కావలసింది కశ్మీరీ విద్యార్థులకు పటిష్టమైన భద్రతా చర్యలు కల్పించడం. అమాయకులైన యువత నేరారోపణకు బలికాకుండా వారిని రక్షించుకోవడానికి మనం కృతనిశ్చయులమై ఉండాలి. పహల్గాం దాడి సమయంలో వివిధ ప్రాంతాల పర్యాటకులను కులమతాలకు అతీతంగా ఆదరించి అక్కున చేర్చుకున్నది కశ్మీర్ ముస్లింలే అన్న వాస్తవాలను మరిచిపోరాదు. బాధితులకు ఆపన్నహస్తం అందించిన కశ్మీర్ లోయపైన, అక్కడి ప్రజలపైన, విద్యార్థులపైన ఎక్కడైనా వివక్ష చూపించడమంటే మనకు మనం శత్రువులం కావడమే.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమిండియాలా కలిసి పనిచేయాలి.. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశప్రజల ఆకాంక్ష. మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదన్నారు ప్రధాని మోదీ. ఢిల్లీలో నీతి ఆయోగ్ ముఖ్యమైన సమావేశం జరిగింది. దేశంలోని చాలా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇందులో పాల్గొన్నారు. దేశా అభివృద్ధి వేగాన్ని మనం పెంచాలని ప్రధాని మోదీ అన్నారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి కట్టుగా పనిచేసి, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. భారతదేశం పట్టణీకరణ వైపు వేగంగా కదులుతోంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల కోసం మనం కృషి చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం మన నగరాల చోదక శక్తిగా మారాలని ప్రధాని మోదీ అన్నారు. అందరి కళ్ళు నీతి ఆయోగ్ సమావేశంపైనే ఉన్నాయి. ప్రధాని మోదీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బీహార్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాలేదు. సాయంత్రం 5 గంటలకు ప్రధాని మోదీ సమావేశం ముగింపు ప్రసంగం చేస్తారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధానమంత్రి నిర్వహిస్తున్న మొదటి ప్రధాన సమావేశం ఇది. సాధారణంగా, పూర్తి కౌన్సిల్ సమావేశం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం ఇది జూలై 27న జరిగింది. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో స్వర్ణాంధ్రపై ప్రజెంటేషన్ ఇచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. ఏపీ ప్రతిపాదనలను ఇతర రాష్ట్రాలు పరిశీలించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ సూచించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని.. గూగుల్, %ూ×% టెక్నాలజీని వాడుతున్నామని తెలిపారు. 2029 నాటికి పేదరిక నిర్మూలనే తమ లక్ష్యమన్నారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌పై పలువురు ప్రశంసలు కురిపించారు.

सत्यमेव जयते
NITI Aayog

## భారత టెస్ట్ క్రికెట్‌లో నూతన శకం ప్రారంభం..
# ఇంగ్లండ్ టూర్‌కు జట్టు ప్రకటన



రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత టెస్ట్ క్రికెట్‌లో కొత్త శకం మొదలైంది. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ టూర్ తో టూర్ ప్రారంభం కానుంది.టెస్ట్ సిరీస్ కోసం బీసీసీఐ శనివారం జట్టును ప్రకటించింది.

**కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు.**

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ నాలుగో ఎడిషన్‌ను భారత్ యువ జట్టుతో ప్రారంభించనుంది. టెస్టుల నుంచి కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత..

యువ శుభ్‌మన్ గిల్ కొత్త కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అదే సమయంలో రిషబ్ పంత్‌ని వైస్ కెప్టెన్‌గా నియమించారు. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత అతని స్థానంలో సాయి సుదర్శన్ ఎంపికయ్యాడు. భారత జట్టులో అనుభవజ్ఞులైన ఇద్దరు ఆటగాళ్లు రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా మాత్రమే.

అంతేకాకుండా కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్‌లకు కూడా జట్టులో చోటు కల్పించారు. జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలింగ్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. వీరిద్దరితో పాటు మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, శార్దూల్ ఠాకూర్‌లు కూడా చోటు దక్కించుకున్నారు.

**ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు**

**శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీం ద్ర జడేజా, ధ్రువ్ జురైల్, వా షింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.**

# SPORTS

## మరో 100 ఏళ్లలో కూడా చెక్కుచెదరని రోహిత్ మాన్‌స్టర్ రికార్డు.. ఏంటో తెలుసా?



: క్రికెట్ చరిత్రలో ఎందరో దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లు ఉన్నారు. కానీ, వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ సృష్టించిన ఒక రికార్డు మాత్రం అరుదైనది. ఇది మరో 100 ఏళ్ల వరకు బ్రేక్ చేయడం సాధ్యం కాదనిపిస్తోంది. ఆ రికార్డ్ ఏంటో తెలిస్తే, మీరు కూడా ఇదే మాట అంటారు. రోహిత్ బద్దలవ్వని రికార్డ్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. అదే మూడు డబుల్ సెంచరీలు. ఈ ఘనతను సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. ఈ రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఆ మూడు అద్భుత ఇన్నింగ్స్‌లు ఎప్పుడొచ్చాయో తెలుసా?**

209 %జం% ఆస్ట్రేలియా (బెంగుళూరు, 2013): రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో మొట్టమొదటి డబుల్ సెంచరీని ఆస్ట్రేలియాపై బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 158 బంతుల్లో 209 పరుగులు చేశాడు. ఇందులో 12 ఫోర్లు, 16 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఇది అతని కెరీర్‌లో ఒక మలుపు తిప్పిన ఇన్నింగ్స్. 264 %జం% శ్రీలంక (కోల్‌కతా, 2014): ఇది రోహిత్ శర్మ సాధించిన అత్యధిక వ్యక్తిగత వన్డే స్కోరు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో శ్రీలంకపై అతను 173 బంతుల్లో 264 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 33 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఒక బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఈ రికార్డు కూడా ఇప్పట్లో బద్దలవడం కష్టం. 208 %జం% శ్రీలంక (మొహాలీ, 2017):లి మొహాలీలో శ్రీలంకపైనే రోహిత్ శర్మ తన మూడవ డబుల్ సెంచరీని సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 153 బంతుల్లో 208 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 13 ఫోర్లు, 12 సిక్సర్లు ఉన్నాయి. తన వివాహ వార్షికోత్సవం రోజున ఈ అద్భుత ఇన్నింగ్స్ ఆడటం విశేషం.

**రోహిత్ ఈ రికార్డ్ ఎందుకు అసాధ్యం?**

వన్డే క్రికెట్ ఫార్మాట్‌లో 50 ఓవర్లలో ఒక బ్యాట్స్‌మెన్ డబుల్ సెంచరీ సాధించడమే ఒక అద్భుతం. అలాంటిది మూడు సార్లు డబుల్ సెంచరీలు నమోదు చేయడం అంటే అది మామూలు విషయం కాదు. రోహిత్ శర్మ అద్భుతమైన టైమింగ్, సిక్సర్లు బాదే సామర్థ్యం, సుదీర్ఘ ఇన్నింగ్స్‌లు ఆడే ఓపిక ఈ రికార్డుకు కారణంగా నిలిచింది. ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో అనేక మంది పవర్‌హిట్టర్లు ఉన్నప్పటికీ, నిలకడగా ఈ స్థాయిలో పరుగులు చేయడం, పెద్ద స్కోర్లుగా మలచడం చాలా కష్టం. క్రికెట్‌లో టీ20 ఫార్మాట్ ప్రభావం పెరగడంతో ఆటగాళ్లు వేగంగా పరుగుధించలు సాడాని%అం%కి మొగ్గు చూపుతున్నారు. దీంతో ఒకే ఇన్నింగ్స్‌లో ఎక్కువ సేపు క్రీజ్‌లో ఉండి డబుల్ సెంచరీ చేయడం అనేది చాలా అరుదైపోయింది. రోహిత్ శర్మ వన్డేల్లో సాధించిన ఈ మూడు డబుల్ సెంచరీల రికార్డు, అతనిని "హిట్‌మ్యాన్"గా మార్చడమే కాకుండా, క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన స్థానాన్ని కల్పించింది. ఈ రికార్డును బద్దలు కొట్టడానికి భవిష్యత్తులో ఏ బ్యాట్స్‌మెన్ వచ్చినా, అతనికి ఒక గొప్ప సవాలు ఎదురవడం ఖాయం.

## ఆడు మగాడ్రా బుజ్జీ..
## ఫాస్టెస్ట్ సెంచరీతో ఇంగ్లీషోళ్లనే గజగజ వణికించేశాడుగా..

: క్రికెట్ ప్రపంచంలో ఓ జింబాబ్వే ప్లేయర్ సంచలనం సృష్టించాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే యువ బ్యాటర్ బ్రయాన్ బెన్నెట్ అద్భుత ఇన్నింగ్స్‌తో 139 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ట్రెంట్ బ్రిడ్జ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో బెన్నెట్ చూపిన ప్రతిభ, అతని దేశానికి ఒక గొప్ప గుర్తింపును తెచ్చింది. ఇంగ్లాండ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 565 పరుగుల భారీ స్కోరును డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన జింబాబ్వేకు బ్యాటింగ్ సవాలుగా మారింది. ఈ సమయంలో, బ్రయాన్ బెన్నెట్ క్రీజ్‌లోకి వచ్చి ధైర్యంగా, దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 143 బంతుల్లో 139 పరుగులు సాధించాడు. ఇందులో 26 ఫోర్లు ఉన్నాయి. అతని బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 97.20గా ఉండటం విశేషం. ఇది టెస్ట్ క్రికెట్‌లో జింబాబ్వే బ్యాటర్ సాధించిన అత్యంత వేగవంతమైన శతకం (97 బంతుల్లో సెంచరీ)గా మారింది. అతను తన ఇన్నింగ్స్‌లో పలు కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ముఖ్యంగా కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ (42)తో కలిసి 65 పరుగుల భాగస్వామ్యాన్ని, ఆ తర్వాత సీన్ విలియమ్స్ (25)తో కలిసి 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ పరుగులు జింబాబ్వే ఇన్నింగ్స్‌కు ఒక మంచి పునాది వేశాయి. అయితే, బెన్నెట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, జింబాబ్వే జట్టు 265 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో జింబాబ్వేను ఫాలో ఆన్ ఆడిస్తోంది. రెండవ ఇన్నింగ్స్‌లో బెన్నెట్ కేవలం 1 పరుగు మాత్రమే చేసి నిరాశపరిచాడు. ఈ మ్యాచ్‌లో బెన్నెట్ ప్రదర్శన అతని కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ శతకం. అలాగే ఇదే అతని అత్యధిక స్కోరుగా నిలిచింది. అతని ఈ ఫియర్ లెస్ బ్యాటింగ్, జింబాబ్వే క్రికెట్‌కు ఒక ఆశాకిరణంలా నిలిచింది. బ్రయాన్ బెన్నెట్ భవిష్యత్తులో జింబాబ్వే క్రికెట్‌లో ఒక కీలక ఆటగాడిగా మారతాడని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఇంగ్లాండ్ విజయానికి 8 వికెట్లు..

జింబాబ్వే 265 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత ఇంగ్లాండ్ 300 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత జింబాబ్వేకు ఫాలో ఆన్ ఇచ్చింది. రెండో రోజు బ్యాటింగ్ ముగిసే సమయానికి జింబాబ్వే 30 పరుగులు చేసి 2 వికెట్లు కోల్పోయి ఆడుతోంది. ఇంగ్లాండ్ గెలవాలంటే 8 వికెట్లు అవసరం.

మ్యాచ్ సంక్షిప్త స్కోరు:

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్: 565/6 డిక్లేర్డ్

జింబాబ్వే మొదటి ఇన్నింగ్స్: 265 (బ్రయాన్ బెన్నెట్ 139)

జింబాబ్వే రెండవ ఇన్నింగ్స్ (ఫాలో ఆన్): 30/2 (రెండవ రోజు ఆట ముగిసే సమయానికి)



## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ.. ప్రపంచంలోనే తొలి ప్లేయర్‌గా

**టీమిండియా స్టార్ బ్యాటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లెజెండ్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్‌లో ఒకే జట్టు తరపున 800 ఫోర్లు కొట్టిన తొలి ఆటగాడిగా విరాట్ వరల్డ్ రికార్డు సృష్టించాడు.**

**ఐపీఎల్ 2025 లో భాగంగా శుక్రవారం లక్నో వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఈ ఘనత అందుకున్నాడు. కోహ్లీ ఇప్పటివరకు ఆర్సీబీ తరపున 801 ఫోర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 25 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 43 పరుగులు చేశాడు. ఇక ఈ రేర్ ఫీట్ సాధించిన జాబితాలో ఇం?గ్లండ్ ఆటగాడు జేమ్స్ విన్స్(694) రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. విన్స్ హాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ తరపున ఆడి ఈ ఫీట్ నమోదు చేశాడు.**

**టీ20ల్లో ఒకే జట్టు తరుపున అత్యధిక ఫోర్లు కొట్టిన ఆటగాళ్లు వీరే..**

**విరాట్ కోహ్లీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు) %-% 801 ఫోర్లు**

**జేమ్స్ విన్స్ (హాంప్‌షైర్) - 694 ఫోర్లు**

**అలెక్స్ హేల్స్ (నాటింగ్‌హామ్‌షైర్) - 563 ఫోర్లు**

**రోహిత్ శర్మ (ముంబై ఇండియన్స్) - 550 ఫోర్లు**

**ల్యూక్ రైట్ (సస్సెక్స్) - 529 ఫోర్లు**

**ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. ఆర్సీబీకి సన్‌రైజర్స్ ఝులక్ ఇచ్చింది. బెంగళూరుపై 45 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది.**

**తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు సాధించింది. ఇషాన్ కిషన్ (94 నాటౌ ట్‌బీ 48 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా.. అభిషేక్ శర్మ (34బీ 17 బం తుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లు), అనికేత్ వర్మ(26బీ 9 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లు), క్లాసెన్(24) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. అనంతరం లక్ష్య చేధనలో ఆర్సీబీ 19.5 ఓవర్లలో 189 పరుగులకే ఆలౌటైంది.**



## ఇది కదా సక్సెస్ అంటే.. 25 ఏళ్లకే టీమిండియా కెప్టెన్‌గా

భారత టెస్టు క్రికెట్ జట్టుకు కొత్త నాయకుడొచ్చాడు. రోహిత్ శర్మ వారసుడు ఎవరో తేలిపోయింది. టీమిండియా టెస్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ ఎంపికయ్యాడు. అందరూ ఊహించినట్టే గిల్‌కే భారత జట్టు పగ్గాలను బీసీసీఐ అప్పగించింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం అధికారికంగా ప్రకటించింది. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ పంజాబీ క్రికెటర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశామని ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌పేర్కొన్నాడు.ఇక అరంగేట్రం చేసిన ఐదేళ్లలోనే భారత జట్టు కెప్టెన్‌గా ఎదిగిన గిల్‌పై సర్వాత్ర ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇది కదా సక్సెస్ అంటూ గిల్‌ను నెటిజన్లు కొనియాడుతున్నారు. గిల్ 2020లో ఆస్ట్రేలియాపై తన టెస్టు అరంగేట్రం చేశాడు.




**25 ఏళ్ల వయస్సులోనే?**

భారత టెస్టు జట్టుకు 17 ఏళ్ల తర్వాత యువ కెప్టెన్ వచ్చాడు. 2008లో దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే నుంచి భారత టెస్టు జట్టు పగ్గాలను ఎంఎస్ ధోని చేపట్టాడు. అప్పటికి ధోని వయస్సు 27 ఏళ్లు. ఆ తర్వాత 8 ఏళ్ల పాటు భారత జట్టును మిస్టర్ కూల్ నడిపించాడు. అనంతరం 2014 డిసెంబరులో ధోనీ నుంచి కోహ్లీకి టెస్టు కెప్టెన్సీ దక్కింది. అప్పటికి విరాట్‌కు 27 ఏళు .. కోహ్లీ సరిగ్గా ఏడేళ్ల పాటు రెడ్‌బాల్ ఫార్మాట్‌లో భారత జట్టుకు సారథ్యం వహించాడు. కోహ్లీ నాయకత్వంలోనే తొలిసారి ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. 2021 ఆఖరిలో కోహ్లీ టెస్టు కెప్టెన్సీకి రాజీనామా చేయడంతో అతడి వారసుడిగా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టాడు. రోహిత్ శర్మ టెస్టు కెప్టెన్‌గా ఎంపికయ్యేటప్పటికి అతడి వయస్సు 34 ఏళ్లు. ఇప్పుడు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో శుబ్‌మన్ గిల్ 25 ఏళ్ల వయస్సులోనే కొత్త టెస్టు కెప్టెన్‌గా నియిమితుడయ్యాడు. దీంతో దిగ్గజ కెప్టెన్లు ధోని, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కంటే అతి తక్కువ వయస్సులోనే టీమిండియా నాయకుడిగా ఎంపికై గిల్ చరిత్ర సష్టించాడు. ఓవరాల్‌గా భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా ఎంపికైన ఐదవ అతి పిన్న వయస్కుడిగా గిల్ నిలిచాడు. గిల్ ప్రస్తుత వయస్సు 25 సంవత్సరాల 285 రోజులు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో మాజీ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడి (21 సంవత్సరాల 77 రోజులు) అగ్రస్దానంలో ఉన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్టులు ఆడి 35.06 సగటుతో 1893 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 7 హాఫ్ సెంచరీలు, ఐదు శతకాలు ఉన్నాయి.

టెస్టుల్లో అతి పిన్న వయస్కులైన భారత కెప్టెన్లు వీరే..

మన్సూర్ అలీ ఖాన్ పటౌడి (21 సంవత్సరాల, 77 రోజులు)

సచిన్ టెండూల్కర్ -(23 సంవత్సరాల, 169 రోజులు)

కపిల్ దేవ్ (24 సంవత్సరాల, 48 రోజులు)

రవి శాస్త్రి (25 సంవత్సరాల, 229 రోజులు)

శుబ్‌మాన్ గిల్ (25 సంవత్సరాల, 285 రోజులు)

# సినిమా చిత్రం

## ఆలియా కేన్స్ ఆరంగేట్రం రెస్పాన్స్ ఇదీ



ఇండియా- పాక్ ఉద్రిక్తతల కారణంగా ఆలియా భట్ కేన్స్ 2025 ఆరంగేట్రాన్ని వాయిదా వేసుకుందని ప్రచారం సాగింది. కేన్స్ లో మొదటి రోజే ఆలియా అడుగుపెట్టాల్సింది...

కానీ అది జరగలేదు. దానికి కారణం భారత్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం.. అంటూ ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఆలియా భట్ ఫ్రెంచ్ రివేరా వేదికగా జరుగుతున్న కేన్స్ ఉత్సవాల్లో పాల్గొంది. ఈ వేడుకల్లో ఆలియా ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. కేన్స్ రెడ్ కార్పెట్‌పై తొలిసారి ఆరంగేట్రం చేస్తున్న ఆలియా ఆర్గాన్జా ఎనామెల్ ఫ్లోరల్ ఐవరీ రఫ్ఫుతో ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్-షోల్డర్ బస్టియర్ గౌనులో ప్రత్యక్షమైంది. ఈ లుక్ చాలా మందిని ఆకర్షించినా కానీ, 2017 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మల్లికా షెరావత్ మెర్మైడ్ గౌనును ఇమ్మిటేట్ చేసిందని నెటిజనులు గుర్తు చేశాయి. కేన్స్ లో మల్లిక చాలా సీనియర్. కొన్నేళ్ల పాటు రెడ్ కార్పెట్ లుక్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారగలిగింది. 2017లో మల్లిక పింక్ కలర్ అద్దిన, లేత గోధుమరంగు జార్జెస్ హొబెకా ఆఫ్-షోల్డర్ మెర్మైడ్ గౌనులో ఇండియన్ క్వీన్ లా కనిపించింది.

ఇప్పుడు మళ్లీ ఆలియా లుక్ దానిని గుర్తు చేసిందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. అయితే ఆలియా ఆరంభ లుక్ అదిరిపోయిందంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ ఆలియా తన మేకప్ , హెయిర్ డిజైన్ ఎంపికతో కొంత నిరాశపరిచిందని అభిమానులు భావిస్తున్నారు.

ఒక నెటిజన్ వ్యాఖ్యానిస్తూ, ఈ దుస్తులు చాలా అందంగా ఉన్నాయి అని ప్రశంసించారు. ఆలియా నటిస్తున్న స్పై మూవీ ఆల్ఫా విడుదల కావాల్సి ఉంది. ఇందులో శార్వరి కూడా నటిస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ లవ్ %८% వార్‌లోను ఆలియా నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## అనగనగా నయా ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందా?




ఇంతకుముందు ఏదైనా సినిమాలు చూడాలంటే థియేటర్లోనే చూడాలి. లేదంటే టీవీ ఛానెల్స్ లో చూడాలి. కానీ మారుతున్న జెనరేషన్ లో భాగంగా ఇప్పుడు ఓటీటీలు వచ్చేశాయి. పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాలిటీ షోలు సైతం ఈ ఓటీటీల్లోనే చూస్తున్నారు ఆడియన్స్. కరోనా ద్వారా ఈ ఓటీటీల వాడకం బాగా పెరిగింది. థియేటర్ రిలీజ్ కు ఇబ్బంది పడే ఎన్నో సినిమాలకు ఓటీటీలు దేవాలయాల్లా కనిపిస్తున్నాయి. అందుకే కోవిడ్ నుంచి చాలా సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజయ్యాయి. అంతేకాదు, థియేటర్ రన్ తర్వాత కూడా కొత్త సినిమాలు ఓటీటీలో రిలీజవుతుండటం చాలా కామన్. కానీ ఇప్పుడు దానికి రివర్స్ లో ఓటీటీలో రిలీజైన ఓ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్లబోతుంది. రీసెంట్ గా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన అనగనగా అనే సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. విమర్శకులు సైతం ఈ సినిమాను ప్రశంసిస్తున్నారు. కొన్ని ఏరియాల్లో ఫ్రీ ప్రీమియర్లు వేస్తే అవి కూడా హౌస్ ఫుల్స్ అయ్యాయి.

ఈ సినిమా ప్రీమియర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే అనగనగా సినిమాకు పెయిడ్ షో లు వేయనున్నట్టు ఆ సినిమాలో మెయిన్ లీడ్ గా నటించిన సుమంత్ తెలిపాడు. అయితే ఓటీటీలో రిలీజైన సినిమా ఇలా థియేటర్లలో రిలీజ్ చేయడం ఇదేమీ ఫస్ట్ టైమ్ కాదు. గతంలో కూడా కొన్ని సినిమాలను ఇలానే చేశారు కానీ అవేమీ పెద్దగా క్లిక్ అవలేదు. కానీ అనగనగా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆ సినిమా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. లిమిటెడ్ స్క్రీన్స్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న అనగనగా ఓ కొత్త ట్రెండ్ కు తప్పకుండా నాంది పలుకుతుందని మేకర్స్ కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఒకవేళ మ్యాజిక్ జరిగి థియేటర్లలో కూడా ఈ సినిమా హిట్ అయితే పలువులు దీన్ని ఫాలో అయ్యే ఛాన్సుంది. అలా అని ఏ సినిమాను పడితే ఆ సినిమాను ఓటీటీలో రిలీజ్ అయ్యాక థియేటర్లలోకి తీసుకొచ్చి రిలీజ్ చేస్తే మొదటికే మోసం వచ్చే ఛాన్స్ కూడా ఉంది. అయితే అనగనగా థియేట్రికల్ రిలీజ్ విషయంలో మాత్రం మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## అప్పుడు అలా అన్న వాళ్లే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు



నేచురల్ స్టార్ నాని హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా మంచి సక్సెస్ లో ఉన్నాడు. కోర్టు, హిట్3 సినిమాలతో నిర్మాతగా తక్కువ టైమ్ లో వరుస సక్సెస్‌లు అందుకున్న నాని, ఏం చేసినా దాని గురించి ఎంతో ఆలోచించే అడుగు ముందుకేస్తాడు. ఈ విషయం ఇప్పుడు మరోసారి స్పష్టమైంది. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని నటిస్తూ నిర్మించిన హిట్3 సినిమా నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్స్ లో మాత్రమే రిలీజైందనే విషయం తెలిసిందే. ఈ విషయంలో రిలీజ్ టైమ్ లో నాని కొన్ని విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. అయితే నార్త్ లో ఏదైనా సినిమాను మల్టీప్లెక్స్ లో రిలీజ్ చేయాలంటే ఓటీటీ రిలీజ్ కనీసం 50 రోజుల తర్వాతే ఉండాలనేది అక్కడి రూల్. దానికి సదరు నిర్మాత ఒప్పుకుంటేనే మల్టీప్లెక్సుల్లో సినిమాలు ఆడతాయి. లేదంటే ఆడవు. హిట్3 సినిమా విషయంలో నాని ఆ రూల్ కు నో చెప్పి నెట్‌ఫ్లిక్స్ తో 28 రోజుల స్ట్రీమింగ్ కు డీల్ కుదుర్చుకుని, నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్ రిలీజ్‌నే ప్లాన్ చేసుకున్నాడు. హిట్3 రిలీజయ్యాక తెలుగు రాష్ట్రాల్లో మిక్స్డ్ టాక్ తో మొదలై మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. కానీ నార్త్ లో మాత్రం హిట్3 మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు మే 29న హిట్3 నెట్‌ఫ్లిక్స్ లోకి వచ్చేస్తుంది. ఇదంతా చూస్తుంటే నాని హిట్3 ఓటీటీ విషయంలో తీసుకున్న డెసిషనే కరెక్ట్ అనిపిస్తుంది. ఎందుకంటే నార్త్ ఆడియన్స్ కు హిట్3 పెద్దగా ఎక్కలేదు. వారిని నమ్ముకుని మల్టీప్లెక్సుల డీల్ కు ఒప్పుకుని ఉంటే నెట్‌ఫ్లిక్స్ హిట్3 కోసం నానికి ఆఫర్ చేసిన మొత్తం రేటులో భారీ కోత పడేది. దీంతో నాని నష్టపోయేవాడు. అయితే ఇప్పుడు విషయం తెలుసుకున్న అందరూ నానిని ఈ విషయంలో మెచ్చుకుంటున్నారు. ఓ వైపు థియేటర్ రిలీజ్, ఓటీటీ రిలీజ్ కు గ్యాప్ ఉండాలని నిర్మాతలకు ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న టైమ్ లో నాని లాంటి నిర్మాత తీసుకున్న నిర్ణయం వారిలో ఏమైనా మార్పును తీసు కొస్తుందేమో చూడాలి. ఒకటి మాత్రం నిజం, మేకర్స్ మంచి కంటెంట్ తో అలరించగలిగితేనే ఈ రోజుల్లో ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు తప్పించి లేదంటే ఎంత స్టార్ క్యాస్టింగ్ ఉన్నా, ఎంత భారీ బడ్జెట్ సినిమా అయినా దాన్ని చూడాలనుకోవడం లేదు మన ప్రేక్షకులు.

## 157 లో మెగాస్టార్ శివ శంకర వర ప్రసాద్!



మెగాస్టార్ చిరంజీవి 157వ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. జూన్ నుంచి ప్లాన్ చేసుకున్నా? అనూహ్యంగా దర్శకుడు అనీల్ రావిపూడి శుక్రవారం నుంచే పట్టాలెక్కించారు. చిరంజీవితో పాటు ప్రధాన తారగణమంతా తొలి షెడ్యూల్ తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నారు. వాళ్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇప్పటికే చిరంజీవి పాత్ర ఎలా ఉంటుందన్నది ముందే రివీల్ చేసారు. ఈ సినిమాలో చిరు మరో 'చంటబ్బాయి'లా హైలైట్ అవుతారని వినిపిస్తుంది. హిలేరియస్ ఎంటర్ టైనర్ లో చిరు పాత్ర చాలా కామిక్ గా ఉంటుందని ముందే రివీల్ చేసారు. చిరంజీవి చాలా కాలం తర్వాత ఎంతో ఇష్టపడి చేస్తోన్న కామెడీ చిత్రమిది. తాజాగా చిరు పాత్రకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరు శివ శంకర వర ప్రసాద్ అట. ఈ పేరు ఇప్పటి జనరేషన్ చాలా మందికి తెలియదు. చిరంజీవి అసలు పేరు శివ శంకర వర ప్రసాద్. స్టార్ కాక ముందు ఇదే పేరుతో పిలవబడే వారు. స్టార్ అయిన తర్వాత స్క్రీన్ నేమ్ చిరంజీవి అయింది. అక్కడ నుంచి పెద్ద స్టార్ అవ్వడంతో మెగాస్టార్ అనే బిరుదు దక్కిం చుకున్నారు. అలా శివ శంకర వర ప్రసాద్ పరిశ్రమలో చిరంజీవిగా, మెగాస్టార్ గా ఎదిగారు. 157లో శివ శంకర వర ప్రసాద్ వాస్తవ పేరునే పెట్టే సాహసం అనీల్ చేసాడంటే? దాని వెనుక బలమైన రీజన్ ఉంటుంది. కెమెరా వెనుక చిరంజీవి ఎలా ఉంటారు? అన్నది పాత్రలో జోడించి ఉంటారని సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. చిరంజీవి రియల్ క్యారక్టరైజేషన్ కూడా ఇందులో ఉంటుందంటున్నారు. చిరంజీవి నుంచి అనుమతి వచ్చాకే ఆయన వాస్తవ పేరు పాత్రకు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమా టైటిల్ పై ఆసక్తి నెలకోంది. అనీల్ సినిమా టైటిల్స్ కూడా క్యాచీగా ఉంటాయి. స్టోరీనే బట్టే టైటిల్ పెడుతుంటాడు.

## జాన్వీకి టాలీవుడ్ లో మరో బంపరాఫర్?




బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తెలుగు సినిమాలపై ఎక్కువ ఫోకస్ చేసింది. తెలుగు సినిమాల్లోకి ఎంటరై సౌత్ సినిమాతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకుంది జాన్వీ. తన తల్లి ఎక్కువగా సినిమాలు చేసి రాణించిన తెలుగులో సినిమాలు చేస్తే తల్లికి క్లోజ్ గా ఉండొచ్చనే భావనతో జాన్వీ టాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ చేసింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర సినిమాతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.

ఇప్పుడు జాన్వీకి తెలుగులో వరుస అవకాశాలొస్తున్నాయి. దేవర సినిమా రిలీజ్ కాకుండా సెట్స్ పై ఉన్నప్పుడే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో ఆఫర్ ను కొట్టేసింది. తెలుగులో మొదటి సినిమాను ఎన్టీఆర్ తో చేసిన జాన్వీ, రెండో సినిమాను చరణ్ తో లైన్ లో పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. ఇందులో రామ్ చరణ్ అథ్లెట్ గా కనిపించనున్నాడు. కానీ పెద్దిలో జాన్వీ పాత్రకు సంబంధించిన వివరాలు మాత్రం ఇప్పటివరకు బయటకు రాలేదు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న పెద్ది సినిమా జాన్వీకి తెలుగులో మరింత క్రేజ్ ను పెంచుతుందని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే పెద్ది సినిమా రిలీజ్ కాకుండా ఆ సినిమా సెట్స్ పై ఉన్నప్పుడే జాన్వీకి తెలుగు నుంచి మరో ఆఫర్ కూడా రాబోతున్నట్టు సమాచారం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా పాన్ ఇండియా డైరెక్టర్ అట్లీ డైరెక్షన్ లో తెరకెక్కనున్న సినిమాలో జాన్వీ నటించనుందని తెలుస్తోంది. జవాన్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత అట్లీ నుంచి రాబోతున్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలున్నాయి.

ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలో మృణాల్ ఠాకూర్, అనన్యా పాండే లాంటి హీరోయిన్లు నటించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడదే సినిమాలో ఓ హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను కూడా తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారట. అన్నీ కుదిరి ఈ సినిమాలో కూడా జాన్వీ ఛాన్స్ అందుకుంటే టాలీవుడ్ లో జాన్వీ కెరీర్ కు ఇక తిరుగుండదని చెప్పొచ్చు.

## కుబేర గోల.. ఫ్యాన్స్ కోపాన్ని చిటికెలో తగ్గించేశారు



జూన్ 20న పాన్ ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతున్న ధనుష్ %-% నాగార్జున కాంబో చిత్రం కుబేరా ఓ చిన్న సంఘటనతో సోషల్ మీడియాలో పెద్ద హంగామా రేపింది. టాలెంటెడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. కానీ మే 25న విడుదలయ్యే టీజర్‌కి సంబంధించిన ప్రకటనలో తలెత్తిన చిన్న అపోహ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ పోస్టర్‌తోనే ఈ గందరగోళం మొదలైంది. కుబేరా చిత్ర యూనిట్ మే 23న టీజర్ రిలీజ్ డేట్ ప్రకటించగా.. ఆ పోస్టర్‌లో నాగార్జున ఒక్కరే కనిపించడం ధనుష్ ఫ్యాన్స్‌కి నచ్చలేదు. వెంటనే సోషల్ మీడియాలో /kubera-boycott- అనే హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ మొదలైంది. ధనుష్‌ను తప్పించి నాగార్జునను మాత్రమే హైలైట్ చేయడంపై అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కుబేరా టీమ్ అసలైన ఉద్దేశం కొద్దిసేపటికే బయటపడింది. నాగార్జున సినీ రంగ ప్రవేశానికి 39 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన్ను ప్రత్యేకంగా హైలైట్ చేయడమే ఆ పోస్టర్ ఉద్దేశమని వెల్లడైంది. దీని వెంటనే..

20 నిమిషాల్లోనే ధనుష్ పాత్రను హైలైట్ చేసే మరో టీజర్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ధనుష్ ఫ్యాన్స్ కోపాన్ని చల్లార్చే విధంగా స్పందించారు మేకర్స్. ఈ వివరణతో ధనుష్ ఫ్యాన్స్ కూడా శాంతించారు. బహుశా మేకర్స్ ముందుగా ప్లాన్ చేసిన విధంగా ఒక్కొక్కరి క్యారెక్టర్ పోస్టర్‌ల ద్వారా టీజర్‌ను ప్రమోట్ చేయాలనుకున్నారని అర్థమవుతోంది. కానీ అభిమానులు ముందుగా దాని వెనుక ఉద్దేశాన్ని అర్థం చేసుకోకపోవడంతో ఈ అపోహకు దారి తీసింది. ఇలాంటివి గతంలో కూడా అనేకసార్లు చోటు చేసుకున్నాయి.

స్టార్ హీరోలకు సంబంధించిన సినిమాల్లో అభిమానుల మధ్య ఈ తరహా పొరపాట్లు సర్వసాధారణమే. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో నిమిషాల వ్యవధిల్లో ట్రెండ్‌లు మారిపోతుంటాయి. అయితే, మేకర్స్ స్పందన త్వరగా వచ్చినందున ఈ వివాదం పెద్దగా కొనసాగకుండా ముగిసింది. ఇక మే 25న రాబోతున్న కుబేరా టీజర్ పై భారీగా అంచనాలున్నాయి. సినిమా లుక్, కంటెంట్, మ్యూజిక్ అన్నీ కొత్తగా ఉండబోతున్నాయని టాక్. నాగార్జున పాత్రలో కొత్తదనం ఉంటుందని ఇప్పటికే టీజర్ పోస్టర్ సూచిస్తోంది. ధనుష్ అభిమానులు కూడా వెంటనే మద్దతు ప్రకటించడంతో, ఈ సినిమా ప్రమోషన్‌కు మించిన హైప్ కలిగించిందనే చెప్పాలి. త్వరలో టీజర్ విడుదలవుతుండగా.. సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana. Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin: 501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com PRGI Reg No : TGTEL/25/A0555